## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151






JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:329 | బుధవారం జులై 02 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే బనకచర్లకు అంకురార్పణ: మంత్రి ఉత్తమ్



2లో

## భూదాన్ భూముల్లో ప్రహరీగోడ నిర్మాణం.. కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు



2లో

## రైల్వే సూపర్ యాప్ వచ్చేసింది.. ఇక అన్ని సేవలూ ఒకేచోట




2లో

# కేసీఆర్, హరీశ్‌రావు సంతకాలే తెలంగాణకు మరణశాసనం



- జలాల విషయంలో రాజీ లేదు: తెలంగాణ నీటి హక్కులను కాపాడటంలో ఎటువంటి రాజీ ఉండదని, ఇందుకోసం రాజకీయంగా, సాంకేతికంగా, న్యాయపరంగా పోరాటం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.
- మాజీ సీఎం కేసీఆర్‌పై విమర్శలు: గత పదేళ్లుగా సాగునీటి శాఖను చూసిన కేసీఆర్, హరీశ్‌రావు తెలంగాణకు నష్టం చేశారని ఆయన ఆరోపించారు.
- 2015 ఒప్పందంపై అభ్యంతరాలు: 811 టీఎంసీల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని, 68% జలాలు ఏపీకి కేటాయించినా అభ్యంతరం లేదని 2015లో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు “మరణశాసనం”గా మారాయని పేర్కొన్నారు.
- కృష్ణా జలాల కేటాయింపులు: కృష్ణా పరివాహక ప్రాంతం పరంగా తెలంగాణకే ఎక్కువ వాటా దక్కాలని, అయితే ప్రాజెక్టులు పూర్తికాకపోవడం వల్ల కేటాయించిన 299 టీఎంసీలను కూడా వాడుకోలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.





హైదరాబాద్: తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి (%=వఝుత్ష్ర =వసఎ%) అన్నారు. రాష్ట్రానికి చెందిన నీటిహక్కులు కాపాడటంలో రాజకీయంగా, సాంకేతికంగా, న్యాయపరంగా పోరాడుతూనే ఉంటామని చెప్పారు. ప్రజాభవన్‌లో ‘గోదావరి-బనకచర్ల’పై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.

“నీటిపారుదల శాఖను పదేళ్లపాటు కేసీఆర్, హరీశ్‌రావు చూశారు. రాష్ట్ర నీటి హక్కులను వాళ్లు కాపాడతారని అందరూ భావించారు. కానీ వాళ్లే రాష్ట్రానికి నష్టం చేశారు. 811 టీఎంసీల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని.. 68 శాతం జలాలు ఏపీకి కేటాయిస్తే అభ్యంతరం లేదని 2015లో సంతకం చేశారు. 2015లో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయి.

కృష్ణా పరివాహక ప్రాంతం పరంగా చూస్తే తెలంగాణకే ఎక్కువ దక్కాలి. ప్రాజెక్టులు పూర్తికాకపోవడంతో కేటాయించిన 299 టీఎంసీలు కూడా వాడుకోలేని పరిస్థితి వచ్చింది. ఉమ్మడి ఏపీలో ప్రారంభించిన ప్రాజెక్టులను పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఏపీ మాత్రం పూర్తిచేసుకున్న ప్రాజెక్టులకు నీటిని తరలించుకుపోతోంది.

ఉమ్మడి ఏపీలో రూ.38వేల కోట్లతో ప్రాణహిత-చేవెళ్ల చేపట్టారు. దాన్ని పక్కనపెట్టి కేసీఆర్ కాళేశ్వరం ఎత్తిపోతలు చేపట్టారు. కమీషన్లకు కక్కుర్తిపడి రూ. లక్షల కోట్లతో నిర్మించారు. అంత ఖర్చు చేసి 168 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోశారు. పార్టీని బతికించుకునేందుకు మళ్లీ జలాల సెంటిమెంట్‌ను ఎత్తుకున్నారు. గోదావరిలో వేల టీఎంసీలు వృథాగా పోతున్నాయని కేసీఆర్ మాట్లాడారు. కేటాయింపులు ఉన్న 968 టీఎంసీలు వాడుకోకుండా వృథాగా పోతున్నాయని ఎలా అంటారు?ప్రాజెక్టులు పూర్తి చేసి వాడుకుంటే ఇంకా మిగులు జలాలు ఎక్కడ ఉంటాయి? మిగులు జలాలతోనే బనకచర్ల నిర్మిస్తున్నామని ఏపీ చెప్తోంది.

మిగతాది 2లో



# వైద్యులకు వందనం..

## సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు

అమరావతి: జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులందరికీ సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. అసమానమైన అంకితభావం, కరుణతో జీవితాలను రక్షించడానికి చేస్తున్న అవిశ్రాంత ప్రయత్నాలకు తాము వందనం చేస్తున్నామన్నారు. ఆరోగ్యపరమైన సమస్యలతో వచ్చేవారికి మెరుగైన వైద్యం అందించి, స్వస్థత కలిగించేందుకు ప్రతి వైద్యుడు ఎంతో తపిస్తారని వెల్లడించారు. క్లిష్టమైన అనారోగ్య సమస్యలతో ఉన్న రోగులకు సైతం పునర్జన్మ ఇచ్చేందుకు ఆసుపత్రి బల్లపై చిన్నపాటి యుద్ధమే చేస్తారన్నారు. వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ప్రజలకు వైద్యులంటే ఎనలేని గౌరవమర్యాదలుంటాయని తెలిపారు.



# ‘సూపర్‌సిక్స్’ అమలుకు కట్టుబడి ఉన్నాం

- సీఎం చంద్రబాబు తూర్పుగోదావరి జిల్లా మలకపల్లిలో పింఛన్లు పంపిణీ చేశారు.
- ప్రతినెలా ఒకటో తేదీన గ్రామాలు కళకళలాడేందుకు పింఛన్లే ప్రధాన కారణమని సీఎం అన్నారు.
- సూపర్‌సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని చంద్రబాబు తెలిపారు.
- గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పింఛన్లు సరిగా ఇవ్వలేదని విమర్శించారు.
- ‘పేదల సేవలో’ కార్యక్రమం ద్వారా పేదలను ఆదుకుంటున్నామన్నారు.

పింఛన్ల కోసం నెలకు రూ.2,750 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు.

మిగతాది 12లో

# మెడికల్ సీటు ఇప్పిస్తామని సజ్జల సన్నిహితులు మోసం చేశారు..

## మంత్రి లోకేశ్‌కు ఫిర్యాదు



అమరావతి: ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేశ్ ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. మెడికల్ సీటు ఇప్పిస్తామంటూ వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి సన్నిహితుడు తమను మోసం చేశాడని ఓ వ్యక్తి లోకేశ్‌కు ఫిర్యాదు చేశారు. తమ కుమారుడికి పీజీ మెడికల్ సీటు ఇప్పిస్తామంటూ సజ్జల రామకృష్ణారెడ్డి సన్నిహితులు మోసం చేశారని తాడేపల్లి మండలం కుంచనపల్లికి చెందిన మన్నె సుబ్బారావు ఫిర్యాదులో పేర్కొన్నారు.

మిగతాది 12లో

# సంపాదకీయం

## ఎమర్జెన్సీతో తలపడిన ఒక తరం యువ కార్యకర్తలు

శ్రీమతి ఇందిరా గాంధీ 1975లో ప్రకటించిన ఎమర్జెన్సీ%ౌ%ప్రజాస్వామ్య పరిరక్షణకు కీలకమైన పోరాట సందర్భంగా, రాజ్యాంగ హక్కుల బోలుతనాన్ని వెల్లడించేదిగా, నిరంకుశ అధికారం తలెత్తడానికి దారితీసిన పరిస్థితిగా ముందుకు వచ్చింది. ఎమర్జెన్సీ ప్రకటనను, దేశ ప్రజానీకం మీద నిరంకుశ పరిపాలన శాశ్వతంగా రుద్దడానికి చేపట్టిన దుర్మార్గపు చర్యగా సి.పి.ఐ (యం) నాయకత్వం తొలుత భావించింది. సుదీర్ఘ కాలంపాటు పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని పాతర వేసే అవకాశం ఉన్నదని అంచనా వ్యక్తం చేసింది. అయితే కొద్ది వారాలలోనే ఇది ప్రతిపక్ష రాజకీయ పక్షాలను చెదరగొట్టడానికి శ్రీమతి గాంధీ చేపట్టిన తెలివిమాలిన చర్యగా స్పష్టమయ్యింది.

1971లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో 'గరీబీ హఠావో' నినాదంతో శ్రీమతి గాంధీ అధికారాన్ని గెలుచుకున్నారు. అయితే ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన అనేక వాగ్దానాలను శ్రీమతి గాంధీ ప్రభుత్వం నెరవేర్చని ఫలితంగా ప్రజలలో పెద్ద ఎత్తున అసంతృప్తి గూడుకట్టుకున్నది. 1974లో రైల్వే కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె, బీహార్‌లో జయప్రకాష్ నారాయణ మొదలు పెట్టిన 'సంపూర్ణ విప్లవం' ఉద్యమం–ఈ రెండూ నాడు ప్రజలలో నెలకొన్న అసంతృప్తికి తార్కాణాలు. శ్రీమతి ఇందిరా గాంధీ ఎన్నిక చెల్లనేరదని అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇవ్వడంతో అధికారాన్ని నిలబెట్టుకోవడానికి ఈ అసాధారణమైన అప్రజాస్వామిక చర్యకు శ్రీమతి గాంధీ పూనుకున్నారు. చిల్లర రాజకీయ ప్రయోజనం కోసం చేపట్టిన ఈ చర్యను ప్రజాస్వామిక పరిరక్షణ కోసం ప్రజానీకాన్ని పెద్ద ఎత్తున కదిలించడం ద్వారా వమ్ము చెయ్యవచ్చు.

దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించే నాటికి నేను భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) జాతీయ కార్యదర్శిగా, సిపిఐ(యం) కార్యకర్తగా పని చేస్తూ జవహర్‌లాల్ నెహ్రూ యునివర్శిటీ (జె.ఎన్.యు)లో డాక్టరేట్ పరిశోధక విద్యార్థిగా ఉన్నాను. అప్పటికి ఎస్ఎఫ్ఐ స్థాపించి (1970) ఐదేళ్లు అయింది. కానీ విద్యార్థుల హక్కుల పరిరక్షణలో, ఇందిరా గాంధీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించడంలో సమరశీల సంఘంగా పేరు తెచ్చుకున్నది. ఈ కారణంగానే ఎమర్జెన్సీలో ఎస్ఎఫ్ఐ మీద దాడులు జరిగాయి. ఎస్ఎఫ్ఐకి చెందిన తొమ్మిది మంది కీలక ఆఫీస్ బేరర్లను, నాయకులను అరెస్టు చేసి అంతర్గత భద్రతా చట్టం (మీసా) కింద జైల్లో కుక్కారు. తదనంతరం మరో 60 మందిని మీసా చట్టం కింద జైలు పాల్జేశారు. దేశవ్యాప్తంగా వందల మంది విద్యార్థి నాయకులను, క్రియాశీల కార్యకర్తలను మరో నిర్బంధ చట్టం డిఐఆర్ కింద అరెస్టు చేసి జైల్లో పెట్టారు. ఈ నేపథ్యంలో అరెస్టుకి చిక్కకుండా అజ్ఞాతంలో ఉండి పని చేయమని పార్టీ నన్ను ఆదేశించింది. విద్యార్థి సంఘం జాతీయ స్థాయిలో కనీస కార్యకలపాలు నిర్వహించేలా చూడమని నాకు బాధ్యత అప్పచెప్పింది.

ఢిల్లీలో అధికారగణం జె.ఎన్.యు విద్యార్థుల మీద, విద్యార్థి సంఘం మీదా దాడులు ముమ్మరం చేసింది. జులై 7వ తేదీన వందలాది మంది పోలీసుల విశ్వవిద్యాలయ హాస్టళ్లను చుట్టముట్టి ఇంటరాగేషన్ పేరిట అనేక మందిని పోలీసు స్టేషన్‌కు తరలించారు. అందులో పది మందిని అదుపులోకి తీసుకుని మిగిలిన వారిని విడిచిపెట్టారు. ఎస్.ఎఫ్.ఐ నాయకత్వంలో జె.ఎన్.యు విద్యార్థులు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ప్రతిఘటనోద్యమాన్ని నిర్వహించసాగారు. పోలీసులు విద్యార్థి సంఘం అధ్యక్షుడు డి.పి. త్రిపాఠీని అరెస్టు చేయ్యడానికి విశ్వ ప్రయత్నాలు చేశారు. కర్కోటక పోలీసుగా పేరొందిన డి.ఐ.జి పి.యస్ భిందర్ పోలీసు యూనిఫారం లేకుండా హాస్టల్లోకి ప్రవేశించి ఎస్.ఎఫ్.ఐ కార్యకర్త ఒకరిని కిడ్నాప్ చేసి తీసుకెళ్లాడు. అయితే డి.పి త్రిపాఠీ అనుకుని ప్రబీర్ పుర్కాయస్థను ఎత్తుకెళ్లారు. జరిగిన పొరపాటును సరిదిద్దుకోవడానికి బదులుగా పోలీసులు ప్రబీర్ మీద అక్రమ అభియోగాలు మోపి మీసా కింద అరెస్టు చేసి ఎమర్జెన్సీ ముగిసేంతవరకూ జైల్లో పెట్టారు. విశ్వవిద్యాలయ అధికారులు విద్యార్థి నాయకుడిని బహిష్కరించిన నేపథ్యంలో జె.ఎన్.యు విద్యార్థులు మూడు రోజుల పాటు సమ్మె చేశారు.

వివిధ భావజాలాలతో పలు విద్యార్థి సంఘాలలో పని చేస్తున్న విద్యార్థులందరూ దేశవ్యాప్తంగా ఐక్యమై నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. అజ్ఞాత జీవితం గడుపుతున్నప్పటికీ నేను విద్యార్థి సంఘం కార్యకలాపాలు నడిచేలా చూడడానికి వివిధ రాష్ట్రాలు తిరిగాను. కొన్ని చోట్ల అజ్ఞాత సమావేశాలు నిర్వహించాను. నాడు తమిళనాడు ముఖ్యమంత్రిగా డి.ఎం.కె పార్టీకి చెందిన కరుణానిధి ఉండడం, ఆయన ఎమర్జెన్సీని బహిరంగంగానే వ్యతిరేకించడంతో ఎమర్జెన్సీ వ్యతిరేక శక్తులు సమావేశాలు నిర్వహించుకోవడానికి చెన్నై సురక్షిత స్థావరంగా మారింది. ఇది పసిగట్టిన ఇందిర ప్రభుత్వం 1976 జనవరిలో కరుణానిధి ప్రభుత్వాన్ని అక్రమంగా రద్దు చెయ్యడంతో ఆ గూడు కాస్తా చెదిరిపోయింది.

21 నెలల్లో ఎమర్జెన్సీ ముగిసిపోయింది. ఈ కాలంలో నా వ్యక్తిగత జీవితం కూడా అనేక మలుపులు తిరిగింది. సిపిఐ(యం)లో పనిచేస్తున్న తోటి కార్యకర్త బృందాతో నా వివాహం జరిగింది. మేం ఇద్దరం పాక్షికంగా అజ్ఞాత జీవితం గడుపుతున్నందున మా వివాహం ఒక కామ్రేడ్ నివాసంలో గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోయింది. బృందా 'రీటా' అనే మారు పేరుతో, నేను 'సుధీర్' అనే మారు పేరుతో అజ్ఞాత జీవితం గడిపాం. జీవితంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటుండగా%ౌ%నన్ను పెంచి పెద్ద చేసి విద్యాబుద్ధులు నేర్పించిన మా అమ్మ కూడా ఈ కాలంలోనే మరణించి నాకు తీరని విషాదాన్ని మిగిల్చింది. నేను అజ్ఞాత జీవితం గడుపుతున్న మూలాన కొద్దికాలం అమ్మకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే బృందాతో వివాహమయ్యాక అమ్మను తీసుకొచ్చి మాతోనే ఒక చిన్న అవుట్‌హౌస్‌లో అట్టేపెట్టుకున్నాం. నాలుగు నెలలు తిరగకుండానే 54 ఏళ్ల వయసులో అమ్మ చనిపోయింది.

ఒక తరం పార్టీ కార్యకర్తలకు అప్పుడే మొదలైన ఉద్యమ జీవితంలో ఎమర్జెన్సీ అనేక అనుభవాలను మిగిల్చింది. ప్రజాస్వామ్యం, ప్రజాస్వామిక హక్కులలో బోలుతనం ఏమిటో అర్థమయ్యేలా చేసింది. ప్రజాస్వామ్య హక్కుల పట్ల బేఫర్వాగా ఉండకూడదని తెలియజెప్పింది. అలాగే ప్రజల మధ్య ఉండి పనిచేయడం, ముఖ్యంగా విద్యార్థులతో కలిసి పని చెయ్యడం ద్వారా శ్రమకోర్చి సాధించుకున్న హక్కులను చేజారనీకుండా పరిరక్షించుకునేది అంతిమంగా ఆ ప్రజలే అన్న సత్యం బోధపడింది.

ఎమర్జెన్సీ కాలంలో చురుగ్గా పని చేసి తీవ్ర నిర్బంధాలను ఎదుర్కొన్న ఎస్.ఎఫ్.ఐ నాయకులు, కార్యకర్తలు తదనంతర కాలంలో సిపిఐ(యం) అగ్ర నాయకులుగా ఎదిగారు. మాణిక్ సర్కార్, కొడియేరి బాలకృష్ణన్, సీతారాం ఏచూరి, యం.ఎ.బేబి వంటి వారు ఈ కోవకు చెందినవారే. ఎమర్జెన్సీ కాలంలో విద్యార్థి, యువజన ఉద్యమాలకు నాయకత్వం వహించిన అనేక మంది వారి, వారి రాష్ట్రాలలో వివిధ రాజకీయ పార్టీలలో అగ్ర నాయకులుగా ఎదిగారు.

యాభై ఏళ్ల తర్వాత వెనక్కి తిరిగి చూసుకుంటే మన దేశ ప్రజాస్వామిక వ్యవస్థ మీద తొలిసారిగా జరిగిన దాడిగా 'ఎమర్జెన్సీ' అందరి మదిలో నిలిచిపోతుంది. అయితే ఇది హఠాత్ పరిణామంగా భావించరాదు. 1950ల నుంచే ప్రజల ప్రజాస్వామిక హక్కుల మీద, పౌరహక్కుల మీద క్రమేణా పెరుగుతూ వచ్చిన దాడులకు కొనసాగింపుగా జరిగిన పెను దాడిగా మనం గుర్తించాలి.

అలాగే ఇవాళ దేశంలో నెలకొన్న పరిస్థితులను ఎమర్జెన్సీ కాలంతో సాపత్యం పెట్టి చూడడం కూడా పొరబాటు. గత పదకొండేళ్లుగా మోడీ హయాంలో సాగుతున్న పాలనను 'అప్రకటిత ఎమర్జెన్సీ'గా పేర్కొనడం కూడా సరైన అవగాహన కాజాలదు. ప్రస్తుతం ప్రజాస్వామ్యం మీద, రాజ్యాంగ సూత్రాల మీద జరుగుతున్నది సంస్థాగతంగా నిరంకుశత్వాన్ని నెలకొల్పుతున్న దొంగ దాడి.

## రైల్వే సూపర్ యాప్ వచ్చేసింది.. ఇక అన్ని సేవలూ ఒకేచోట

రైల్వేకు సంబంధించిన అన్ని సేవలూ ఒకేచోట అందించే సూపర్ యాప్ అందుబాటులోకి వచ్చింది. తొలుత స్వరైల్ పేరిట ఈ సూపర్ యాప్‌ను పరీక్షించిన రైల్వే శాఖ.. తాజాగా రైల్‌వన్ పేరిట పౌరులందరికీ అందుబాటులోకి తెచ్చింది. దీని సాయంతో రిజర్వ్‌డ్/ అన్‌రిజర్వ్‌డ్ టికెట్లు, ప్లాట్‌ఫామ్ టికెట్లు, రైళ్ల ఎంక్వైరీ, పీఎన్‌ఆర్, జర్నీ ప్లానింగ్, రైల్ మదద్, ఫుడ్ ఆన్ ట్రైన్ వంటి సేవలు పొందొచ్చు. ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

రైల్‌వన్: సూపర్ యాప్ రిజిస్ట్రేషన్.. స్టెప్ బై స్టెప్ ప్రాసెస్ ఇదీ!

సూపర్ యాప్‌లో ప్రస్తుతానికి అందుబాటులోకి వచ్చిన సేవలన్నీ ఆన్‌లైన్‌లో, యాప్ రూపంలో వేర్వేరుగా అందుబాటులో ఉన్నాయి. ఒక్కో సేవకు ఒక్కో యాప్ ఉంది. వీటన్నింటినీ ఒకేచోట అందించడమే ఈ సూపర్ యాప్ లక్ష్యం. దీన్ని కొన్ని నెలలుగా పరీక్షించిన రైల్వేశాఖ.. ఎట్టకేలకు యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. మున్ముందు మరిన్ని సేవలను ఇందులో జోడించే అవకాశం ఉంది. ఈ యాప్‌ను అభివృద్ధి చేసిన సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్ వార్షికోత్సవం సందర్భంగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లాంచ్ చేశారు.

## బనకచర్ల విషయంలో కాంగ్రెస్ మొద్దునిద్రను లేపింది భారాసనే

మొదటిపేజీ తరువాయి

పాత అబద్ధాలనే మళ్లీ ప్రచారం చేస్తోన్న సీఎం రేవంత్‌రెడ్డి.. అపెక్స్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని ఇప్పటికీ ఎందుకు అడగట్లేదని ప్రశ్నించారు. చంద్రబాబు పట్ల చూపుతున్న గురుభక్తికి ఇది నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ నీటి హక్కుల విషయంలో అన్యాయం చేస్తూనే, లెక్కకు మించి అబద్ధాలు ప్రచారం చేస్తూ.. భారాసపై చేస్తున్న రాజకీయాన్ని తెలంగాణ సమాజం గమనిస్తోందన్నారు.

## కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే బనకచర్లకు అంకురార్పణ: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: పోలవరం–బనకచర్లపై కేంద్రానికి మన అభ్యంతరాలను తెలిపామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు గోదావరి వాటర్ ట్రైబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమని వాదించామన్నారు. ఏపీ ప్రభుత్వం చేసిన బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిన నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ ప్రజాభవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

"పోలవరం, ధవళేశ్వరానికి కలిపి ఏపీ 484 టీఎంసీలకు మించి వాడుకోరాదు. పోలవరం నుంచి నీటి ఎత్తిపోతల కోసం 2 టన్నెల్ నిర్మాణాలు ప్రతిపాదించారు. రోజుకు 20వేల క్యూసెక్కులు తరలించేలా 2 టన్నెల్స్ ప్రతిపాదన పెట్టారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే బనకచర్ల ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. కృష్ణా గోదావరి జలాల్లో గత పదేళ్లలో రాష్ట్రానికి అన్యాయం జరిగింది. గోదావరి జలాలను సీమకు తరలిస్తుంటే కేసీఆర్ నోరెత్తలేదు"అని మంత్రి ఉత్తమ్ అన్నారు.

## భూదాన్ భూముల్లో ప్రహరీగోడ నిర్మాణం.. కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల భూముల వ్యవహారంలో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. హైకోర్టు స్టే విధించినా ప్రహరీగోడ నిర్మిస్తున్నారంటూ బిర్ల మల్లేశ్ అనే వ్యక్తి కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు.. రంగారెడ్డి కలెక్టర్‌తోపాటు ప్రతివాదులుగా ఉన్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను 11వ తేదీకి వాయిదా వేసింది.

మహేశ్వరం మండలం నాగారంలోని 181, 182, 194, 195 సర్వే నంబర్లలోని భూదాన్ భూములను ఆక్రమించారంటూ పిటిషన్ దాఖలు కాగా.. ఆయా భూములకు సంబంధించి లావాదేవీలు జరపొద్దని, వాటిని నిషేధిత జాబితాలో చేర్చాలని హైకోర్టు ఆదేశించింది. కోర్టును ఆదేశించినా ప్లాట్ల చుట్టూ ప్రహరీగోడ నిర్మిస్తున్నారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు ఫొటోలను అందించారు. దీనిపై నివేదిక ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను హైకోర్టు ఆదేశించింది.

## అవును.. నేను అదృష్టవంతుడినే: సీఎం సిద్ధరామయ్య



బెంగళూరు: తనను అదృష్టవంతుడిగా పేర్కొంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే బీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య స్పందించారు. 'అవును.. నేను అదృష్టవంతుడినే. అందుకే ముఖ్యమంత్రి పదవిలో ఉన్నాను' అన్నారు. గృహనిర్మాణ శాఖ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ పట్ల అసంతృప్తితో ఉన్న ఎమ్మెల్యే బీఆర్ పాటిల్.. మంగళవారం "సిద్ధరామయ్య లాటరీ కొట్టారు. ఆయన్ను సోనియాగాంధీకి పరిచయం చేసింది నేను. ఆయన అదృష్టం బాగుండి సీఎం అయ్యారు. నాకు ఏ గాడ్ ఫాదర్ లేరు. నేను సూర్జేవాలాను కలిసి చెప్పాల్సిందంతా చెప్పా. ఏం జరుగుతుందో చూద్దాం" అంటూ చేసిన వ్యాఖ్యల వీడియో చర్చనీయాంశంగా మారడంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పైవిధంగా స్పందించారు.

ఒక్క జిల్లాలోనే 20కి పైగా గుండెపోటు మరణాలు.. సీఎం సిద్ధరామయ్య ఆందోళన

మరోవైపు, తన నియోజకవర్గం అలంద్‌లో పేదలకు ఇళ్ల కేటాయింపులో అవినీతి జరిగిందంటూ ఎమ్మెల్యే బీఆర్ పాటిల్ ఇటీవల ఆరోపించారు. వీటిని తోసిపుచ్చిన గృహనిర్మాణ శాఖ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ కేటాయింపులు పారదర్శకంగానే జరుగుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే పాటిల్ విమర్శల తర్వాత మరో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజు కాజే, బేలూర్ గోపాల కృష్ణ సైతం తమ సొంత ప్రభుత్వంపై అసంతృప్తిని బయటపెట్టారు. ఈ పరిణామాల నేపథ్యంలో కర్ణాటకలో సీఎం మార్పు ఊహాగానాలు, పార్టీలో ఉన్న అసమ్మతిని నియంత్రించేందుకు అధిష్ఠానం ఆదేశాల మేరకు రణ్‌దీప్ సూర్జేవాలా బెంగళూరు చేరుకొని ఎమ్మెల్యేలతో చర్చలు జరిపారు.

ఈ సందర్భంగా సూర్జేవాలా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో నాయకత్వ మార్పులేదని స్పష్టం చేశారు. సీఎం మార్పు ఊహాగానాల వెనక భాజపా కుట్ర ఉందని విమర్శించారు. తమ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలు నిలిచిపోవాలని ఆ పార్టీ కోరుకుంటోందన్నారు.

## కేసీఆర్, హరీశ్‌రావు సంతకాలే తెలంగాణకు మరణశాసనం

మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ మాటలతోనే గోదావరి జలాలను కృష్ణాకు తరలించేందుకు జగన్ ప్రయత్నించారు. జగన్ సీఎంగా ఉన్నన్ని రోజులు ఏపీ ప్రాజెక్టుల గురించి కేసీఆర్, హరీశ్‌రావు మాట్లాడలేదు. జగన్ దిగిపోయి.. చంద్రబాబు సీఎం కాగానే జలాల సెంటిమెంట్‌తో కేసీఆర్ రెచ్చగొడుతున్నారు. నీటి కేటాయింపుల గురించి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడట్లేదు?ఏపీ నుంచి కేంద్రంలో ఉన్న మంత్రులు రోజూ దిల్లీలో ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ నుంచి ఉన్న కేంద్రమంత్రులు ఎలాంటి ప్రయత్నం చేయట్లేదు. చావుబతుకుల్లో ఉన్న భారాసను బతికించాలని భాజపా నేతలు చూస్తున్నారు.

### బనకచర్ల ప్రాజెక్టును కేంద్రం పూర్తిగా తిరస్కరించలేదు

పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్రం తిప్పి పంపడం తాత్కాలికమే. ఈ ప్రాజెక్టును కేంద్రం పూర్తిగా తిరస్కరించలేదు. పునఃపరిశీలన తర్వాతైనా ఈ ప్రాజెక్టు మళ్లీ తెరమీదకు వస్తుంది. మన హక్కులు కాపాడుకోవాలంటే కేంద్రంపై నిరంతరం పోరాటం చేయాలి. 11 ఏళ్లుగా తెలంగాణను కేంద్రంలోని భాజపా నిర్లక్ష్యం చేస్తోంది. రాష్ట్రానికి అన్యాయం చేస్తోన్న భాజపాపై పోరాటం ఉద్ధృతం చేయాలి"అని సీఎం రేవంత్ అన్నారు.

## 'సూపర్‌సిక్స్' అమలుకు కట్టుబడి ఉన్నాం

మొదటిపేజీ తరువాయి

మలకపల్లి: ప్రతినెలా ఒకటో తేదీన గ్రామాలు కళకళలాడేందుకు పింఛన్లే ప్రధాన కారణమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా మలకపల్లిలో సీఎం పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన ప్రజావేదికలో ఆయన మాట్లాడారు. సూపర్‌సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఈ సందర్భంగా వేదికపై సీఎం డప్పు కొట్టారు.

గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పింఛన్లు సరిగా ఇవ్వలేదని చంద్రబాబు అన్నారు. తాము పేదలను ఆదుకునేందుకు 'పేదల సేవలో' కార్యక్రమం చేపట్టామని తెలిపారు. పింఛన్ల కోసమే నెలకు రూ.2,750 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. "రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చాం. విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తామని చెప్పాం. వైకాపా హయాంలో జరిగిన విధ్వంసం నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. గతంలో వ్యవస్థలన్నీ పడకేశాయి. ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది. అభివృద్ధి చేస్తాం.. సంపద సృష్టిస్తాం. పెరిగిన ఆదాయాన్ని పేదలకు పంచుతాం.

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా వెళ్తున్నాం. సూపర్‌సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నాం. తల్లికి వందనం కింద రూ.10వేల కోట్లు జమ చేశాం. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. విశాఖలో నిర్వహించిన యోగాంధ్రతో 2 గిన్నిస్ రికార్డులు, 21 వరల్డ్ బుక్ రికార్డులు నెలకొల్పాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

## మెడికల్ సీటు ఇప్పిస్తామని సజ్జల సన్నిహితులు మోసం చేశారు..

మొదటిపేజీ తరువాయి

తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

దీంతో పాటు మరికొన్ని ఫిర్యాదులు కూడా మంత్రికి అందాయి. మంగళగిరి నియోజకవర్గం కంతేరులో తమ కుటుంబానికి చెందిన వ్యవసాయ భూమిని విక్రయించగా.. బాకీ ఉన్న నగదు ఇవ్వకుండా వేధిస్తున్నారని ఉండవల్లికి చెందిన విజయలక్ష్మి మంత్రికి తెలిపారు. గ్రామానికి చెందిన విష్ణు, రాము తమపై దౌర్జన్యానికి దిగుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ అనే ప్రాణాంతక జన్యు వ్యాధితో బాధపడుతున్న తమ 9 నెలల బాలుడికి వైద్యసాయం అందించి చిన్నారి ప్రాణాలు కాపాడాలంటూ ఎన్టీఆర్ జిల్లా పుట్రేల గ్రామానికి చెందిన జొన్నాడ సాయిరాం కోరారు. రూ.కోట్ల ఖరీదు చేసే ఇంజక్షన్ చేయించాలని.. ప్రభుత్వం తరఫున వైద్యసాయం అందించి తమ చిన్నారిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థనలను పరిశీలించిన లోకేశ్.. ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ధ

## 'కస్టడీ మరణం' క్షమించరానిది.. CBIకి బదిలీ - సీఎం స్టాలిన్

తమిళనాడులో సంచలనం రేపిన అజిత్ కుమార్ (29) అనే సెక్యూరిటీ గార్డు కస్టడీ మరణం పై ఆ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ కు అప్పగిస్తున్నట్లు ప్రకటించింది. పోలీసుల చర్య క్షమించరానిదని పేర్కొన్న ముఖ్యమంత్రి స్టాలిన్ .. దర్యాప్తులో ఎటువంటి సందేహాలకు తావు ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే సీబీఐకి అప్పగించాలని ఆదేశించినట్లు వెల్లడించారు."దర్యాప్తులో భాగంగా వెళ్లిన అజిత్ కుమార్ అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోయాడని తెలిసి షాక్‌కు గురయ్యా. విచారణ సమయంలో పోలీసులు దాడి చేయడం వల్లేనని తెలిసింది. ఈ చర్యలను ఎవ్వరూ సమర్థించరు. కొందరి పోలీసుల చర్య క్షమించరానిది. మళ్లీ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకూడదని హెచ్చరిస్తున్నా. ఈ కేసుకు సంబంధించి తొలుత ఆరుగురు పోలీసులను సస్పెండ్ చేశాం. ఆ తర్వాత హత్య కేసులో ఐదుగురు అరెస్టు అయ్యారు. జిల్లా ఎస్పీని పక్కనపెట్టాం. డీఎస్పీపై సస్పెన్షన్ వేటు వేశాం" అని సీఎం పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యులతో స్వయంగా మాట్లాడానని, ఈ కేసును నిజాయతీగా, పారదర్శకంగా విచారణ జరిపించి న్యాయం చేస్తాననే హామీ ఇచ్చినట్లు చెప్పారు.ఒకే జిల్లాలో 20కి పైగా గుండెపోటు మరణాలు.. సీఎం సిద్ధరామయ్య ఆందోళన"ఈ విషయంపై సీబీ–సీఐడీ దర్యాప్తునకు మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ అంగీకరించింది. అయినప్పటికీ ఐదుగురు పోలీసులపై ఆరోపణలున్నాయి. ఎటువంటి సందేహాలకు తావివ్వకూడదనే ఈ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ కి బదిలీ చేయాలని ఆదేశించా" అని ముఖ్యమంత్రి స్టాలిన్ వెల్లడించారు. సీబీఐకి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. పోలీసులు ఎల్లప్పుడూ మనవతా దృక్పథంతో వ్యవహరించాలని ఎప్పుడూ చెబుతుంటానని, ఇటువంటి ఉల్లంఘనలను ఎన్నడూ ఆమోదించనన్నారు.శివగంగై జిల్లా తిరుప్పువనం సమీపం మడపురంలోని ప్రసిద్ధ భద్రకాళియమ్మన్ ఆలయానికి ఇటీవల వచ్చిన ఇద్దరు మహిళా భక్తుల నగలు అపహరణకు గురయ్యాయి. ఈ కేసులో ఆ ఆలయ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వర్తిస్తున్న అజిత్‌కుమార్‌తో పలువురిని పోలీసులు విచారించారు. ఈ క్రమంలో అజిత్‌ను చిత్రహింసలకు గురిచేసినట్లు తెలిసింది. దీంతో అతను ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం పోస్టుమార్టం నివేదికలో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. అతని తల, చేతులు, నడుము, పాదాలు.. ఇలా శరీరంపై మొత్తం 18 చోట్ల తీవ్ర గాయాలున్నట్లు గుర్తించారు.

# పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో 72 గంటలు కళాశాలల బంద్ విజయవంతం చేయండి.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 2**

మహబూబాబాద్ జిల్లా పెండింగ్ లో ఉన్న 7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి పి.డి.ఎస్.యు డిమాండ్ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని జులై 2 3 4 తేదీలలో డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాల బంద్ పిలుపును విజయవంతం చేయాలని ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు పి డి ఎస్ యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోడ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనగిరి మధు జిల్లా అధ్యక్షులు మాదారపు నాగరాజు మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్



లో ఉన్న 7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు ఎంబర్స్మెంట్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఫీజు రియంబర్స్మెంట్ రాక పేద విద్యార్థులు విద్యకు దూరమైతున్నారని అంతేగాక డిగ్రీ, పీజీ చదువుకున్న విద్యార్థులు పై తరగతికి వెళ్లాలంటే ఇటు ప్రభుత్వ యజమాన్యం అటు ప్రైవేటు యజమాన్యం విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఫీజు మొత్తం కట్టించుకుని ఇస్తున్నారని ఇందువల్ల ఫీజు కట్టలేని పేద విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని రాను రాను ప్రభుత్వాలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తున్నాయని అందులోని భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను ప్రభుత్వ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా పాలన కొనసాగిస్తుందని పేద విద్యార్థులకు విద్యను దూరం చేయాలని లక్ష్యంతో పాలకవర్గాలు ఈరోజు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడం లేదని తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ విద్యా సంస్థల మేనేజ్మెంట్ నాయకులు డోలి సత్యనారాయణ, బిక్కి వెంకటేశ్వర్లు పుల్లారావు, లక్ పతి, మల్లేష్ రవీంద్రరాయి, పిడిఎస్యు జిల్లా కోశాధికారి మహేష్, జిల్లా నాయకులు అల్తాఫ్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో మృతి చెందిన విక్రమచారి కుటుంబ సభ్యులకు పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్

**జన సముద్రం న్యూస్ నల్గొండ డిస్ట్రిక్ట్ ఇంచార్జి ఎండి తన్వీర్ దేవరకొండ జులై 2**



దేవరకొండ మండలంలోని గొట్టిముక్కల గ్రామానికి చెందిన విక్రమ చారి విద్యుత్ షాక్ తో మరణించిన విషయం తెలుసుకొని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి చేరుకొని విక్రమ చారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు బాధిత కుటుంబానికి పరామర్శించారు వారితో పాటు పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యునూస్,నాయకులు సుగుణయ్య,మురళి కృష్ణ, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడి హక్కుల పోరాట సమితి 29వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- రాజ్యాధికారం అంతిమ లక్ష్యం
- మానుకోట గిరిజన జిల్లాలో ఎవ్వరికీ అన్యాయం జరిగిన ఊరుకునేది లేదు
- లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్

**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 2**

మహబూబబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ సబ్ స్టేషన్ తండాలో కేసముద్రం మండల అధ్యక్షుడు బాలు నాయక్, ఉపాధ్యక్షుడు వెంకన్న నాయక్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు ముఖ్యఅతిథిగా



పాల్గొని జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారోజు వీరన్న ఆశయ సాధనలో భాగంగా లంబాడి హక్కుల పోరాట సమితి ఆవిర్భవించింది. నాటి నుండి నేటి వరకు దాస్ రామ్ నాయక్ వ్యవస్థాపక, జాతీయ అధ్యక్షుడు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి మా తండాలో మా రాజ్యం, మేమెంత మందిమో మాకంత వాట అనే నినాదంతో అనేక పోరాటాలు, బలిదానాల ఫలితంగా తండాల గ్రామపంచాయతీ ఏర్పడ్డాయి అని అన్నారు. ఈ విషయాన్ని అసెంబ్లీ సాక్షిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రస్తావించడం జరిగింది. ఆ ఘనత కేవలం లంబాడి హక్కుల పోరాట సమితికి మాత్రమే దక్కుతుందని అన్నారు. అదేవిధంగా మేమెంత మందిమో మాకంత వాటా అనే నినాదంతో రాష్ట్రంలో 10% రిజర్వేషన్ సాధించుకోవడం జరిగింది. అదేవిధంగా కేంద్రంలో 14% రిజర్వేషన్ సాధించడానికి భవిష్యత్ పోరాటం అని తెలియజేశారు. అదేవిధంగా గిరిజన లంబాడి సామాజిక వర్గాల ప్రజలకు సంబంధించిన అనేక సమస్యలపై నిరంతరం మా పోరాటం ఉంటుందని తెలియజేశారు. లంబాడి హక్కుల పోరాట సమితి అంతిమ లక్ష్యం రాజ్యాధికారం కోసం ప్రణాళిక, కార్యచరణ ఏర్పాటు చేసుకొని రాజ్యాధికారం కోసం పోరాటం చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా ఈ మానుకోట గిరిజన జిల్లా లో లంబాడి సామాజిక వర్గ ప్రజలతోపాటు గిరిజన, ఎస్సీ , బీసీ, మైనార్టీ వర్గ ప్రజలకు ఏమాత్రం అన్యాయం జరిగిన సహించేది లేదు. వారికి న్యాయం జరిగేంత వరకు మా లంబాడి హక్కుల పోరాట సమితి పూర్తిస్థాయిలో మద్దతు ఉంటుందని తెలియజేస్తూ నిరంతరం పోరాటాలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో

# డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్స్ కు శుభాకాంక్షలు తెలిపి మొక్కలు బహుకరించిన.........

- హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న.......

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 2**



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ ప్రభుత్వ హాస్పిటల్.డాక్టర్ జగదేశ్వర్.డాక్టర్ టి.కుమారస్వామి జనరల్ పిజిషన్ గార్లకు శుభాకాంక్షలు తెలిపి వారికి మొక్కలు బహుకరించారు. ఈ సంధర్భంగా వెంకన్న మాట్లాడుతూ.... దేవుడు తరువాతా మారో దేవుడిగా డాక్టర్ లను ఎక్కువగా నమ్ముతారు ఎందుకంటే మనుషులను బ్రతికించడంలో డాక్టర్స్ పాత్ర వెలకట్టలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర కుటుంబ సభ్యులు.ఆశన్న.కిరణ్. ఉస్మాన్. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి, శాంతి, సమన్వయ భావాలను పెంపొందిస్తాయి - ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్





**జగిత్యాల జూన్ జన సముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇస్కాన్ మెట్పల్లి వారి ఆద్వర్యం లో జగన్నాథ రథ యాత్ర ప్రారంభం సందర్భంగా జగిత్యాల రోటరీ క్లబ్ వద్ద పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక సమగ్రతను పెంపొందించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి, శాంతి, సమన్వయ భావాలను పెంపొందిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,నాయకులు అడువల లక్ష్మణ్,చెట్పల్లి సుధాకర్,డిష్ జగన్,శివ కేసరి బాబు,దుమాల రాజ్ కుమార్, కుసరి అనిల్,పిట్ట ధర్మరాజు, భోగ చిన్న జి ఆర్,కత్రోజ్ గిరి,రంగు మహేష్,పోతునుక మహేష్, రవి శంకర్,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా విజయవంతం

- నిరుద్యోగులకు సదవకాశం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 2**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రం గ్రామ పంచాయతీ నందు మంగళవారం జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. బయ్యారం గ్రామసెక్రెటరీ శ్రీధర్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ స్రవంతి సారథ్యంలో నిర్వహించారు. బయ్యారం మండలంలో గ్రామపంచాయతీ నందు జాబ్ మేళాలో 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల యువతీ యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాబ్ మేళాలో గత ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ మహబూబాద్ జిల్లా



కోఆర్డినేటర్ స్రవంతి మాట్లాడుతూ చదువు మధ్యలో ఆపేసి, ఫెయిల్ అయి కాలిగా ఉంటున్న వాళ్లు ఇలాంటి మంచి అవకాశాన్ని వినియోగించుకోవాలి, ఉచిత హాస్టల్ వసతి, ఉచిత శిక్షణ సుమారు రెండు నెలలు ఉంటుంది. అనంతరం శిక్షణ పూర్తి చేసిన వారికి 100% ఉద్యోగ అవకాశాలు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా కల్పిస్తున్నాం. వివిధ రకాల శిక్షణలో మరింత నైపుణ్యం మెరుగుపరుచుకోవచ్చు. అలాగే శిక్షణ అనతరం ఎన్.ఎస్.డి.సి వారి శిక్షణ సర్టిఫికెట్ కూడా ఇస్తారు అని వివరించారు. గ్రామ సెక్రెటరీ శ్రీధర్ మాట్లాడుతూ ఉచిత శిక్షణ 100% జాబ్ గ్యారంటీ ఇస్తున్నా ఈ ప్రథమ్ సంస్థ వారికి ధన్యవాదాలు. ఈ సంస్థలో ఉచిత శిక్షణ ఇచ్చే ఉద్యోగం ఇస్తున్నారు కావున ఆసక్తిగల బయ్యారం మండల యువతీ యువకులు కో-ఆర్డినేటర్ స్రవంతి కి సంప్రదించండి. ఈ జాబ్ మేళాలో అనివార్య కారణాలవల్ల పాల్గొనని వారు ఈ నెంబర్ కి 9063484855 సంప్రదించి నిరుద్యోగులు శిక్షణ చేసి ఉద్యోగం సంపాదించాలని కోరుకుంటున్నా. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో సుమారు 200 మంది పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు యాస సంతోష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.02) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండల కేంద్రంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి వీరాభిమాని యాస సంతోష్ రెడ్డి జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి యూత్ వింగ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ వేడుకల్లో భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలను లావణ్య దేవేందర్ రెడ్డి,మాజీ మండల సర్పంచ్ల పోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్,రాయరావుపేట్ మాజీ సర్పంచ్ బోర్ర రమేష్,నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,భువనగిరి పట్టణ యూత్ వింగ్ నాయకులు పెంట నితీష్,నాగారం సూరజ్,కొంత భాస్కర్ గౌడ్,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,పచ్చిమట్ల వంశి గౌడ్,శెట్టి నరేష్ యాదవ్,రాగి జగదీష్,మట్ట గోపి గౌడ్,ఎరుకల దర్శన్ గౌడ్,దొంతి రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి,జక్కి నరసింహ,మంచాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం అంటే దండుగ కాదు.. వ్యవసాయం అంటే పండుగ

**జన సముద్రం న్యూస్ నల్గొండ డిస్టిక్ ఇంచార్జ్ ఎండి తన్వీర్ దేవరకొండ జూలై 2**

రైతును రాజు చేయడమే లక్ష్యంగా పని చేస్తాం ఎమ్మెల్యే శ్నేనావత్ బాలు నాయక్ దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసం వద్ద జాతీయ ఆహార భద్రత మిషన్ ( ఎన్ ఎఫ్ ఎం ) ద్వారా జొన్న మరియు కందివిత్తనాల చిరు సంచులను లబ్ధిదారులకు స్వయంగా అధికారులతో కలిసి పంపిణీ చేసిన దేవరకొండ శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేంతవరకు ప్రజా ప్రభుత్వం రైతులకుఅండగానిలబడుతూనే ఉంటుందని ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ స్పష్టం చేశారు. వ్యవసాయం అంటే దండుగ కాదు.. వ్యవసాయం అంటే పండుగ. రైతులను రాజులను చేయడమే లక్ష్యంగా పని చేస్తామనిపునరుద్ఘాటించారు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వానికి రైతులు మొదటి ప్రాధాన్యత. అధికారం చేపట్టిన కొద్ది రోజుల్లోనే రైతు భరోసా కింద7,625కోట్లరూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశాం. వచ్చే పదేండ్లలో



వ్యవసాయాన్ని పండుగ చేస్తాం అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులను ఆదుకోవడానికి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో 25,35,964 మంది రైతులకు సంబంధించి 20,617 కోట్ల రూపాయలు చెల్లించి రుణ విముక్తులను చేశాం అని అన్నారు రైతాంగానికి అండగా నిలబడాలన్న లక్ష్యంతోనే రుణ మాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్, ఉచిత కరెంట్, స్ప్రింక్లర్స్, డ్రిప్, సోలార్ గిరి వికాసంలో పంపుసెట్లు, సివిల్ సప్లయ్ విభాగం ద్వారా ధాన్యం కొనుగోలు ఇలా కేవలం 18 నెలల కాలంలో వ్యవసాయ రంగంపై 1 లక్ష 04 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిన ప్రజా ప్రభుత్వం అని అన్నారు. అనంతరం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది నిజమైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ



ఇళ్లు మంజూరు చేస్తాం ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 లతో సంబంధం లేకుండా కేవలం నిజమైన అర్హులకు గుర్తించి ఇందిరమ్మ ఇళు మంజూరు చేయాలని సంబంధిత అధికారులు సూచించారు తొలి విడతలో ఇందిరమ్మ ఇండ్లను పేదవాళ్లలో బహుపేదవాళ్లకు ఇవ్వడం జరుగుతుంది. మిగతా రెండు, మూడు, నాలుగు విడతలలో కూడా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం అని అన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి, పి డి రాజ్ కుమార్, అగ్రికల్చర్ ఏడి శ్రీ లక్ష్మీ,మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ రెడ్డి, ఎంపీడీఓలు, ఏ ఈ లు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం, రామప్ప, లక్నవరం మరియు మల్లూరు నరసింహ స్వామి ఆలయం యాత్రకు ప్రత్యేక బస్ సౌకర్యం

- హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్

**జనసముద్రం న్యూస్ జులై 2 హుజురాబాద్**




మేడారం, రామప్ప, లక్నవరం మరియు మల్లూరు నరసింహ స్వామి ఆలయం హుజురాబాద్ ఆర్టీసీ డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం ఈనెల 6న కలదని హుజురాబాద్ డిపో నుండి ఉదయం 5:00 గంటలకు బయలుదేరి సాయంత్రం 6:00 గంటలకు హుజురాబాద్ కి చేరుకోబడును , ఇట్టి అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ డీఎం రవీంద్రనాథ్ తెలిపారు. సూపర్ లగ్జరీ బస్సుకు చార్జి పెద్దలకు రూ.800/-, పిల్లలకు రూ.500/- గా నిర్ణయించబడినదని, అడ్వాన్స్ బుకింగ్ కొరకు ఈక్రింది ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు. 9959225924, 9704833971, 9247159535, 9177324963 కి ఆన్లైన్ రిజర్వేషన్ సౌకర్యం కుడా ఉన్నదని, ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎం సూచించారు.

# వైద్యులకు వాసవి వనితా వాగ్దేవి క్లబ్ ఘన సన్మానం

- డాక్టర్స్ డే సందర్భంగా స్ఫూర్తిదాయక కార్యక్రమం

**జనసముద్రం న్యూస్ జూలై 2 కరీంనగర్**



వైద్యులు మన జీవితంలో దైవస్వరూపులని గుర్తుచేస్తూ, డాక్టర్స్ డే సందర్భంగా వాసవి వనితా వాగ్దేవి క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ భగత్‌నగర్‌లోని కిడ్స్ పాఠశాలలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కరీంనగర్‌కు చెందిన ప్రముఖ వైద్యులను శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. హృద్రోగ నిపుణులు డా. పబ్బ కైలాష్, డా. పబ్బ అనీష్, ఎముకల నిపుణుడు డా. చాకిలం వేణుగోపాల్, ప్రభుత్వ వైద్యాధికారి డా. లావణ్య, వైకిరణ నిపుణురాలు డా. రావికంటి చైతన్య, మూలవాత నిపుణుడు డా. గంప సందీప్, స్త్రీ రోగ నిపుణురాలు డా. గంప సౌమ్యలపై క్లబ్ అభినందనలు తెలియజేసింది.ప్రధాన అతిథిగా ప్రాంతీయ అధ్యక్షురాలు శ్రీమతి పాత రాధా కిషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి రాచకొండ రూపశ్రీ మాట్లాడుతూ,వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనది. దేవుడు ప్రాణం ఇస్తే, వాటిని కాపాడే శక్తి వైద్యులది. వైద్యులు అంటే దేవుడి రూపమే,అని పేర్కొన్నారు.అలానే, సామాజిక సేవలో విశేష సేవలందించిన మెతుకుల సంతోష్ రెడ్డి, పోస్ట్మాన్ సంతోష్ కుమార్‌ను కూడా ఈ సందర్భంగా సన్మానించారు.క్లబ్ ఉపాధ్యక్షురాలు కోలేటి విశాల, కార్యదర్శి ఒజ్జల రాజమణి, ఖజానాదారు గంప హరిణి తదితర సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అనంతరం పాల్గొన్నవారికి అల్పాహారం ఏర్పాటు చేశారు.

# ముందు ఉన్న కార్యవర్గమును కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ

**జగిత్యాల జూన్ జన సముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్**



జగిత్యాల జిల్లా కేంద్రం లో తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘము గత 11 సంవత్సరంలో నుండి నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా కొనసాగుతున్నరు.హైదరాబాద్ తేది. 03-05-2015 రోజున తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల జిల్లా సంఘము, జగిత్యాల కార్యవర్గమును ఎంలాంటి ముందస్తు నోటీసు లేకుండా %ఖ%.అరుణ ఆధ్యక్షరాలిగా నూతన జిల్లా కార్యవర్గమును ఏర్పాటు చేసిన సంధర్భముగా యూనియన్ బైలా ప్రకారం బి. చంద్రయ్య అధ్యక్షులు, తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం,జగిత్యాల సిటీ సివిల్ కోర్టు,హైదరాబాద్ నందు అప్పీలు చేసిన సంధర్భమున,20-06-2025 రోజున %౫ూ చీూ: 753 శీట 2025 ఱఅ 0.ూ. చీశీ%.24 /06/2025 ద్వారా స్టేటస్ కో ఉత్తర్వులు జారి చేయుచు బి.చంద్రయ్య ను అధ్యక్షులు గా,కార్యవర్గము ను తేది 18-10-2025 వరకు కొనసాగ వలెనని ఉత్తర్వులు జారి చేయనైనది. ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షుడు ముజాహిద్ ఖాన్, ఉపాధ్యక్షులు పిల్లి శ్రీను, గంగరాజు,చిన్న నర్సయ్య, కార్యదర్శి ఎల్లా వేణు, సహాయ కార్యదర్శి ఎండీ యూసఫ్, కోశాధికారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేర్నాల కిషోర్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన కళాకారులు

**జనసముద్రం న్యూస్ జూలై 2 హుజురాబాద్**



తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సలహాదారుల కమిటీ ఏర్పాటైంది. ఎమ్మెల్సీ ఎం.కోదండరాం ను చైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కమిటీని ప్రకటించింది. సంచాలకులుగా ఉన్న డా. మామిడి హరికృష్ణ ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. తెలంగాణ సాహిత్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్న పలువురిని సభ్యులుగా నియమించింది ప్రభుత్వం.కమిటీ సభ్యులుగా సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ గుమ్మడి వెన్నెల, సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు డా. అలేఖ్య పుంజాల, సినీ గీత రచయిత డా. సుద్దాల అశోక్ తేజ, కవి దర్శకుడు బి.నర్సింగరావు, కవి జయరాజ్, రచయిత డా.సంగిశెట్టి శ్రీనివాస్, విమర్శకులు డా.కోయి కోటేశ్వరరావు, రచయిత డా.పసునూరి రవీందర్, జానపద కళాకారులు దరువు ఎల్లన్న, అంతుడుపుల నాగరాజు, ఏపూరి సోమన్న, డా. ఒగ్గు రవి కుమార్, నేర్నాల కిషోర్, పల్లె నరసింహ, దర్శకుడు డా.ఖాజా పాషా, కవి డా.యాకూబ్, రచయిత డా.జూకంటి జగన్నాథం, కళాకారుడు దరువు అంజన్నలను నియమిస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నేర్నాల కిషోర్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన వారిలో నగరే బృందం అధ్యక్షుడు చోల్లేటి రాజన్న, ఉపాధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, గాయకులు రచయిత గాయకులు మురళి ,మధు ,వడ్లకొండ అనిల్ ,కుమార్ ,బాబ్జి, కొలిపాక చంద్రశేఖర్ ,దప్పు సురేష్ ,తుమ్మనపల్లి రాజు కళాకారులు హర్షం వ్యక్తం చేశారు

# బీసీ రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే ఎన్నికలు జరపాలని వినతి

**జన సముద్రం న్యూస్ నల్గొండ జిల్లా ఇన్చార్జి ఎండి తన్వీర్ దేవరకొండ జూలై 2**




42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని జాతీయ బీసీల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు బీసీ సంఘం ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో వరి కుప్పల శ్రీను ఆర్మీ.పున్న వెంకటేశ్ ఎండీ ఖాదర్ బాబా అప్పం వీరయ్య తదితరులు పాల్గొన్నారు

# మూడు నెలలుగా జీతాలందని పంచాయతీ కార్మికులు

**కొత్తగూడ జన సముద్రం న్యూస్ (జులై 2)**







మండలంలోని24 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు జీతాలు అందక మూడు నెలలుగా అవస్థలు పడుతున్నారు వారికిచ్చే చాలీచాలని జీతం కూడా సమయానికి అందక కార్మికులు ఇబ్బంది పడుతున్నారు ప్రతినిత్యం ఉదయం లేస్తే మొదలు సాయంత్రం వరకు గ్రామంలో పారిశుద్ధ్య మరియు ఇతర పనులు వివిధ రకాల పన్నులు చేసే గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు అందరికీ సకాలంలో జీతాలు చెల్లించాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత ప్రభుత్వం తీసుకువచ్చిన 51 జీవో తో కార్మికుల బ్రతుకుల ను అస్తవ్యస్తం చేసి అన్ని కేటగిరీలను కలిపి %వీూఔ% (మల్టీ పర్పస్ ) విధానాన్ని తీసుకువచ్చి కార్మికులకు తీరని అన్యాయం చేసింది పన్నులు వసూలు రికార్డులు రాయడం లాంటి పనులు చేసే కారోబార్లను సైతం వర్కర్లుగా చేసి కార్మికుల మనోభావాలను దెబ్బతీసినది ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికుల పట్ల సానుకూలత చూపించి వారి ఉద్యోగానికి భద్రత కల్పించి కారోబార్లకు ప్రత్యేక హోదా కల్పించి 51 జీవోను రద్దు పరచి ప్రతినెలనెలా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు అందించాలి అని కోరుకుంటున్నాము కార్మికుల బ్రతుకుల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

కల్తీ రమణయ్య
మండలఅధ్యక్షులు
కారోబార్ వేలుబెల్లి
కొత్తగూడ మండలం
మహబూబాబాద్ జిల్లా

ముస్కు రమేష్
జిల్లా నాయకులు
కారోబార్ ఎద్దులపల్లి
మండలం కొత్తగూడ
జిల్లా మహబూబాబాద్

# వైద్యులు ప్రాణదాతలు - మల్లగారి శ్రీనివాస్

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.02) జనసముద్రం న్యూస్**






బీబీనగర్ మండల కేంద్రంలోని లిటిల్ బడ్స్ హై స్కూలు కరెస్పాండెంట్ మల్లగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపల్ కాశీవిశ్వనాథ్ పర్యవేక్షణలో అంతర్జాతీయ డాక్టర్స్ డే పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉషోదయ హాస్పిటల్ అదినేత డాక్టర్.సత్యనారయణ హాజరయ్యారు.ఈ సందర్బంగా వారు మాట్లడుతూ నేటి సమాజంలో డాక్టర్ల పాత్ర మరువలేనిది అని,ప్రాణాపాయ స్థితిలో అన్నటువంటి వ్యక్తికి డాక్టర్లు దేవుని ప్రతి రూపం అని,ఇది మనం కరోనా వంటి విపత్కర పరిస్థితులలో చూసాం అని,వైద్యవృత్తి అనేది మామూలు విశయం కాదని,అకుంఠిత దీక్షతో ప్రయత్నం చేస్తే కానీ ఆ స్థాయికి చేరుకోలేమని తెలిపాడు.మానవ రూపంలో ఉన్న దేవుళ్ళు డాక్టర్లు అని కొనియాడారు.ఈ సందర్బంగా డాక్టర్ సత్యనారయణకి శాలువతో సన్మానించి,పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయబృందం,తల్లిదండ్రులు,గ్రామపెద్దలు,యువకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే ఆదర్శ నగరంగా మారుస్తాం..

- కరీంనగర్ ను అభివృద్ధిలో ముందు ఉంచుతాం..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు



**జనసముద్రం న్యూస్ జూలై 2 కరీంనగర్**

కరీంనగర్ నగరాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో ముందుకెళ్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. నగరాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతామని, రాష్ట్రంలోనే ఆదర్శ నగరంగా మార్చేందుకు అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. మంగళవారం కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ని మున్సిపల్ కార్యాలయంలో వెలిచాల రాజేందర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు.రాజేందర్ రావు వెంట మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, ముఖ్య నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు శాలువాతో కమిషనర్ ను సన్మానించారు. అనంతరం కరీంనగర్లో అభివృద్ధి పనులు.. పెండింగ్లో ఉన్న పనులు, తాగునీటి సరఫరా, డంపింగ్ యార్డ్ సమస్య, శానిటేషన్, వీధి దీపాలు, రోడ్లు, డ్రైనేజీలకు సంబంధించిన సమస్యలపై మున్సిపల్ కమిషనర్ తో రాజేందర్ రావు మాట్లాడారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.02) జనసముద్రం న్యూస్ భువనగిరి:-**



లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి జరిమానా విధించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు హెచ్చరించారు.మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన జిల్లా అప్రోప్రీయేట్ అథారిటీ కమిటీ పిసిపి ఎన్డిటి చట్టము సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల 1994 పిసి%డ%పిఎన్డిటి అమల్లోకి వచ్చింది అన్నారు.జిల్లాలో ఉన్న అన్ని స్కానింగ్ కేంద్రాలు విధిగా నిర్దేశించిన రూల్స్ ప్రకారము నిర్వహించాలని తెలిపారు.నిబంధనలు అతిక్రమించినట్లయితే స్కానింగ్ సెంటర్ల యొక్క రిజిస్ట్రేషన్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. చట్ట ప్రకారం డాక్టర్లు,సిబ్బంది,నిర్వాహకులు ప్రత్యక్షంగా కాని,పరోక్షంగా కాని చేసిన మొదటి తప్పుకు రూపాయలు పది వేలు జరిమానా,మూడు సంవత్సరాలు జైలు శిక్ష,రెండవ సారి తిరిగి తప్పు చేస్తే ఐదు సంవత్సరాలు జైలు శిక్ష,50 వేలు జరిమానా విధించబడుతుంది.లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టము నిబంధనలు ఉల్లంఘించిన స్కానింగ్ సెంటర్ల పై తీసుకోనున్న చర్యలపై,అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.లింగ నిర్ధారణ ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 8074261809 గల గోడ పత్రికను ఆవిష్కరించారు.అనంతరం డాక్టర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేస్తూ డాక్టర్స్ అందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,అడిషనల్ డిసిపి లక్ష్మి నారాయణ,జిల్లా వైద్య అధికారి మనోహర్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తరగతులకు హాజరు కావాలి.ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి

**జన సముద్రం న్యూస్ నల్గొండ జిల్లా ఇంచార్జ్ ఎండి తన్వీర్ దేవరకొండ జూలై 2**




దేవరకొండ ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటాన మస్) 2025 -26 విద్యా సంవత్సరానికి సంబంధించిన కళాశాల ఆల్మనక్ క్యాలండర్ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామావత్ రవి విడుదల చేశారు అడ్మిషన్ పొందిన ప్రథమ సంవత్సర విద్యార్థులు తరగతులకు హాజరు కావాల్సిందిగా తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జి కోటయ్య అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ లింగయ్య పాల్గొన్నారు

# దేవరకొండ లో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

**జన సముద్రం న్యూస్ నల్గొండ జిల్లా డిస్టిక్ ఇన్చార్జి ఎండి తన్వీర్. దేవరకొండ. జూలై 2**



దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఘనంగా నిర్వహించారు అధ్యక్షుడు ఎన్విటి ప్రధాన కార్యదర్శి తల్లా శ్రీధర్ గౌడ్ సభ్యులతో కలిసి డాక్టర్స్ అందరినీ శాలువాతో సత్కరించి గిఫ్ట్ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ పిదాం చంద్రరామ్ జయంతిని ప్రతి సంవత్సరం జూలై 1న జాతీయ డాక్టర్స్ డే గా జరుపుకుంటారని ఆయన తెలిపారు

# డాక్టర్స్ , ఆడిటర్స్ ను సన్మానించిన - రోటరీ క్లబ్ సభ్యులు





**పల్నాడు జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 2.**
డాక్టర్స్ డే మరియు ఆడిటర్ డే సందర్భంగా స్థానిక వినుకొండ రోడ్ లో ఉన్న రోటరీ కమ్యూనిటీ భవనంలో మంగళవారం నరసరావుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 2025, 26 సంవత్సరానికి, నూతనంగా ఎన్నికైన రోటరీ క్లబ్ అధ్యక్షులు షేక్ కరీం మొహిద్దీన్ పర్యవేక్షణలో డాక్టర్ గార్లపాటి కృష్ణ కాంత్ మరియు ఆడిటర్ చేకూరి సాంబశివరావు లను దుస్సాల వాళ్ళతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజంలో వైద్యుల ప్రాముఖ్యతను గుర్తించి, వారిని ప్రశంసించేందుకు, భారతదేశంలో గత 34 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం జులై ఒకటో తేదీన జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఆడిటర్లు అంటే కంపెనీల చట్టాలు మరియు నిబంధనలకు లోబడి ఉన్నాయని నిర్ధారించుకోవడానికి ఆర్థిక రికార్డుల ఖచ్చితత్వాన్ని పరిశీలించి నిర్ధారించడానికి అధికారం కలిగిన ఒక ప్రొఫెషనల్. వృత్తి అని,ఆడిటర్లు వ్యాపారాన్ని ఎలా మెరుగ్గా నడపాలనే దానిపై చిట్కాలతో సహా వారి ఫలితాలను తెలియజేస్తారనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి.డి.జి. తాళ్ల రాజశేఖర్ రెడ్డి, రోటరీ క్లబ్ డైరెక్టర్స్ ఎస్.కే. జిలాని మాలిక్, జమ్ముల రాధాకృష్ణ, పాశం కృష్ణారావు, మామిడి సుబ్బారావు, పోటు అచ్యుత్, మేళ్లచెరువు సుమిత్ర కుమార్, మురారి శెట్టి వెంకటేశ్వరరావు, రాయల శ్రీనివాసరావు, కాకుమాను శ్రీనివాసరావు, లింగ ఆంజనేయులు, పులిపాటి రమేష్, కొత్తూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ లో రిటైరైన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించాలి

- **ఆర్టీసీ ఇ.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.కోటేశ్వరరావు పదవీ విరమణ అభినందన సభలో ఇ.యు నాయకులు విజ్ఞప్తి**



**జనసముద్రంన్యూస్, జూలై 2**
ఏపియస్ ఆర్టీసీ లో 36 సం.లు డ్రైవర్ గా విధులు నిర్వర్తించి పదవీ విరమణ గావించిన ఆర్టీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యం. కోటేశ్వరరావు అభినందన సభ పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణలో జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా హాజరైన ఏపీపీటిడి ఇయు రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ ఆర్టీసీ లో రిటైరైన ఉద్యోగులకు మరియు మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు రావాల్సిన గ్రాట్యుటీ మరియు లీవ్ ఎన్ క్యాష్మెంట్ సెటిల్మెంట్ మొత్తాల చెల్లింపులు పెండింగ్ లో వున్నాయని, వాటిని వెంటనే ప్రభుత్వం చెల్లించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేసారు. పీటిడీ లో రిటైరైన ఉద్యోగులకు వైద్యసౌకర్యాలు కల్పించేందుకు గాను విలీనం కు ముందున్న రెమ్స్ స్కీమ్ ను కల్పించాలని. అదేవిధంగా పిటిడి ఉద్యోగులకు చెల్లించాల్సిన 11వ పిఆర్సీ 24 బకాయిలు, డిఎ అరియర్స్ కూడా వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మాజీ పల్నాడు జిల్లా డిపిటిఓ యన్. వి. శ్రీనివాసరావు, డిపోమేనేజర్ బి. శ్రీనివాసరావు తో పాటు ఆర్టీసి ఇ.యు రాష్ట్రనాయకులు యం.హనుమంతురావు, కె.నాగేశ్వరరావు, యం.డి.ప్రసాద్, జి.నారాయణరావు, కృష్ణారావు, కోటేశ్వరరావు, జోనల్ నాయకులు వాకా రమేష్, బాబు సామ్యూల్, బెజవాడ రవితో పల్నాడు జిల్లా అధ్యక్షులు ఖాజా, కార్యదర్శి జి.తిరపతిరావు, గుంటూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కరిముల్లా, ఇ.విజయ్ కుమార్, బాపట్లజిల్లా కార్యదర్శి వై.శ్రీనివాసరావుతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన అన్ని డిపోల నాయకులు, అధికసంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. ఈకార్యక్రమం నర్సరావుపేట డిపో కమిటీ ఆధ్వర్యంలో, డిపో కార్యదర్శి చందు ఆధ్వర్యంలో జరిగింది.

# సంతృప్తికరమైన రెవెన్యూ సేవలుప్రజలకూ అందించండి

- **జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్**



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూన్ 2**
పాడేరు,,ప్రజలకు సంతృప్తికరమైన రెవెన్యూ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ సదస్సులు జరిగి 6 నెలలు గడిచినా మ్యుటేషన్లు పరిష్కరించ లేదని తాహాశీల్దారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. కలెక్టరేట్ వీడికాన్ఫరెన్సు హాలు నుండి సబ్ కలెక్టర్లు, 22 మండలాల రెవెన్యూ అధికారులతో పిజి ఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కారం, మ్యుటేషన్లు, భూముల రీసర్వే, రెవెన్యూ సమస్య పరిష్కారంపై మంగళవారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 368 రెవెన్యూ సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని పేర్కొన్నారు. సచివాలయంలో రెవెన్యూ సేవలు ప్రజలకు సక్రమంగా అందిందం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎపి సేవా సర్వీసెస్ వెబ్సైట్లో నేటికి పరిష్కరించవలసిన ఫిర్యాదులు ఎన్ని ఉన్నాయని ఆరాతీసారు. పిజి ఆర్ ఎస్, రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి తాహాశీల్దారులు చొరవ చూపించాలన్నారు. ప్రతీ వారం సమస్యలు పరిష్కారానికి క్షేత్రస్థాయి సిబ్బందితో రివ్యూ చేసి ఈనెలాఖరునాటికి పూర్తి చేయాలన్నారు. మూడు విజన్లలోని సబ్ కలెక్టర్లు సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టాలని చెప్పారు. మ్యుటేషన్ల ప్రక్రియ సక్రమంగా జరగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేసారు. రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని చెప్పారు. రీ సర్వే వేగంగా జరిపించాలని ఆదేశించారు. వర్షాలకు ప్రజలు అప్రమత్తం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉంటాలన్నారు. మట్టి ఇళ్లు, కచ్చా ఇళ్లలో ఉన్న వారిని పక్కా గృహాలకు తరలించాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కాజ్ వేలను గుర్తించి నివేదించాలన్నారు. కొట్టుకుపోయిన కాజ్ వే ఈ వద్ద ప్రమాదకర బోర్డులు, రెడ్ రిబ్బన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రజలు గెడ్డలు, వాగులు దాటవద్దని సూచించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాటర్స్ పాల్సు పర్యాటకులకు మధ్యాహ్నం నుండి పర్యాటకులను కూడదని తాహాశీల్దారులకు సూచించారు. అప్రమత్తంగా ఉండాలన్నారు. వాటర్ ఫాల్సు అనుమతించ జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ భూముల రీ సర్వే ప్రక్రియ ఈనెల 15 తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. భూములు రీ సర్వే పకడ్బందీగా చేయించ వలసిన బాధ్యత తాహాశీల్దారులపైనే ఉందన్నారు. రీ సర్వే చేయడానికి 13 నోటిఫికేషన్ ఎందుకు జారీ చేయడం లేదని ప్రశ్నించారు. 13 నోటిఫికేషన్ జారీ సమస్యలు, సాంకేతిక సమస్యలుంటే సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించాలన్నారు. పెదబయలు, జి.మాడుగల మారేడు మిల్లి మండలాల్లో రీ సర్వే, 13 నోటిఫికేషన్ జారీపై సంతృప్తి వ్యక్తం చేసారు. రెవెన్యూ సమస్యలు పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. అదే విధంగా పి జి ఆర్ ఎస్లో చూపించాలని స్వీకరించిన ఫిర్యాదులను త్వరత్వరగా పరిష్కారం చెప్పారు. అర్జీదారులతో రెవెన్యూ అధికారులు మర్యాద పూర్వకంగా మెలగాలన్నారు. గ్రామ పంచాయతీల నుండి వచ్చిన ఫిర్యాదులపై వి ఆర్ ఓలతో సమీక్షించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, డి ఆర్ ఓ కె. పద్మావతి, వర్చువల్గా రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, 22 మండలాల తాహాశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా పీవీఎన్ మాధవ్ నియామకం

- **బీజేపీ రాష్ట్ర కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి హర్షం**



**పుట్టపర్తి, జన సముద్రం న్యూస్,జూలై 02:-**
విద్యార్థి ఉద్యమాల నేతగా తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించి సోమవారం భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష పదవిని అధిరోహించిన పీవీఎన్ మాధవ్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, బీజేపీ కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ రాష్ట్ర కన్వీనర్ చింత శరత్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి దశలో ఏబీవీపీ కార్యకర్తగా తన రాజకీయ జీవితం ప్రారంభించిన పీవీఎన్ మాధవ్ అనంతరం శాసన మండలి సభ్యుడిగా రాష్ట్ర ప్రజలకు సేవలందించారు. నిరుద్యోగ యువత కోసం గళమెత్తిన నాయకుడిగా విశాఖ లో విజయం సాధించి,ప్రజలకు అండగా నిలిచారు. ఇప్పుడు రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఆయన నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ మరింత గణనీయమైన అభివృద్ధిని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ భాగస్వామిగా బీజేపీ ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా నూతన కార్యాచరణను మాధవ్ రూపొందిస్తారని శరత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పీవీఎన్ మాధవ్ కి అభినందనలు తెలియజేస్తున్నాయి. మాధవ్ కి అనంతపురం జిల్లాతో అనుబంధం ఉందని వారు ఈ జిల్లా అల్లుడని కావున విశాఖ నుంచి అనంతపురం వరకు ఉన్న అన్ని జిల్లాల సమన్వయంతో ముందుకు వెళ్లాలని సందర్భంగా సూచించారు.

# 10వ వార్డు లో జరిగిన "ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల" పంపిణీ కార్యక్రమం





- **పాల్గొన్న వేముల మంగమ్మ**

**జనసముద్రంన్యూస్, జూలై 2, మాచర్ల**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 10వ వార్డులో శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి తిరిగి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వృద్దులు, మహిళలు ఈ ప్రభుత్వానికి, సిఎం చంద్రబాబు నాయుడు కి మరియు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీలో టీడీపీ మహిళా నాయకురాలు వేముల మంగమ్మ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# పట్లవీడు లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం





**పాల్గొన్న టీడీపీ నాయకులు**

**జనసముద్రంన్యూస్, జూలై 2, వెల్దుర్తి మండలం.**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామం లో 1.7.2025 మంగళవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో పట్లవీడు గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల ఏడు కొండలు(బీసీ కొండలు) మరియు బోయిన చిన్న లింగయ్య , బీరవల్లి అక్కిరెడ్డి , సచివాలయం సిబ్బంధి పాల్గొన్నారు.

# కారంపూడి లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన కటికల బాలకృష్ణ





**జనసముద్రంన్యూస్, కారంపూడి , జూలై 2**
ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలో 1.7.2025 అనగా మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్హులైన వారికి పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ సచివాలయం సిబ్బంది తో కలిసి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఫెన్షన్లు అందుకున్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సాటిలేని సంక్షేమ పథకాలు అమలు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం..!

- **ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**





**జనసముద్రంన్యూస్, జూలై 2**
సంక్షేమ పథకాలు అమలు విషయంలో దేశంలోనే కూటమి ప్రభుత్వానికి సాటిలేదని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. 1.7.2025 అనగా మంగళవారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండల కేంద్రంలోని వినుకొండ రోడ్డులోని లింగబలిజ వీధిలో అర్హులైన వారికి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక పింఛన్లు అందజేయడంలో దేశంలోనే ఏపీ నెంబర్ వన్ స్థానంలో ఉండటం గర్వకారణమన్నారు. అలానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆయన పేర్కొన్నారు. వికలాంగుల, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి గత ప్రభుత్వం అందించిన దానికన్నా రెండు రెట్లు అధికంగా ఇస్తూ వారిని ఆదుకుంటుందని చెప్పారు. ప్రతి నెల ఒకటో తేదీ తెల్లవారుజామునే లబ్ధిదారుల తలుపు తట్టి, పింఛన్ నగదు అందజేయడం కూటమి ప్రభుత్వం నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లు పంపిణీ చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి



**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతి నిది జీలుగుమిల్లి : జులై 1**
కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రతి నెల 1వ తేదీన పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. మంగళవారం జీలుగుమిల్లి మండల లోని బర్రింకలపాడు గ్రామంలో లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ముఖం లో చిరునవ్వు చూడాలని ,వారి ఆర్థిక ఇబ్బందులు గట్టేకించాలనే ఉద్దేశంతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. వితంతు, వృద్ధాప్య, దివ్యాంగులకు ఆర్థిక బరోసా ఉండేలా ఫించన్లు పెంచినట్లు ఆ సొమ్ము మొత్తాన్ని సకాలంలో వారికి అందించి ముఖ్యమంత్రి చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన మాట నిలబెట్టుకున్నారని అన్నారు,పేదల పట్ల నిబద్ధత గా వారికి అన్ని విధాల అండగా ఉండే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు.

# ఏపీ అభివృద్ధికి గొప్ప విజన్ కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబే

- వైసిపి ప్రభుత్వ హయంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు.
- పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,జూలై 02:-**
ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి విజన్ కలిగిన నాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మాజీ మంత్రి డాక్టర్ రఘునాథ రెడ్డి పేర్కొన్నారు.పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు మండలం కొడవ గానిపల్లి,మైలేపల్లి,కొత్తచెరువు,బుక్కపట్నం,పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లి బడే నాయక్ తండ తదితర ప్రాంతాల్లో మాజీ మంత్రి పర్యటించి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.మాజీ మంత్రికి కూటమి పార్టీల పార్టీ నాయకులు కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి ఒక విజన్ కలిగిన నేత ముఖ్యమంత్రి కావడం వల్ల అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి వైపు నడిపిస్తున్నాడని పేర్కొన్నారు. గత 15 ఏళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందని అన్నారు.జగన్ పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందన్నారు. దీంతో రాష్ట్రం అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మారి అభివృద్ధి పూర్తిగా కుంటుబడిందని అన్నారు.అలాంటి రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ అభివృద్ధి వైపు రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు.ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా జులై రెండు నుంచి ఇంటింటికి కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపడుతుందన్నారు.అందులో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గంలో బుధవారం అమడకూరు మండలం కసముద్రం నుంచి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి శ్రీకారం చుడతారని అందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కూటమి పార్టీల నాయకులకు,కార్యకర్తలకు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తచెరువు బుక్కపట్నం పుట్టపర్తి కన్వీనర్లు ఒలిపి శ్రీనివాసులు, రామకృష్ణ ,మల్లి రెడ్డి ,విజయ్ కుమార్,బోయ రామాంజనేయులు,టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, మాజీ జడ్పిటిసి లక్ష్మీనారాయణ, వెంకటసుబ్బారెడ్డి, వెంకట రాముడు, యశోద గంగాధర్, రామారావు, లక్ష్మీపతి , గంగాధర్ నాయుడు,బెస్త చలపతి, బీసీ గంగన్న, రవి, సురేష్ చౌదరి, కృష్ణ ప్రసాద్, ఉమాపతి, మాల మనోహర్, అబ్దుల్లా, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజా ప్రభుత్వం జవాబుదారీగా ప్రజల కోసం పనిచేస్తాం

- ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 80 శాతం అమలు చేశాం
- సగర్వంగా ప్రజల ముందుకు వెళ్ళి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చెబుతాం
- పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి






**నల్లమాడ, జన సముద్రం న్యూస్, జూలై 02:-**
ఇది ప్రజా ప్రభుత్వమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.పుట్టపర్తి నియోజకవర్గం లోని నల్లమాడ మండలం వెళ్ళమద్ది పంచాయతీలోని కొత్తపల్లి తండాలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా వృద్ధులు, వితంతు, వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేపట్టారు.నల్లమాడ మండలంలోని కొత్తపల్లి తండా,రెడ్డిపల్లి , కమ్మవారిపల్లి, నల్లమాడ, చౌటకుంటపల్లి, కొండక మార్ల , ఓడి చెరువు బీసీ కాలనీ, గాజుకుంటపల్లి, మిట్టపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి జవాబుదారీగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏడాదిలోపే సుమారు 80 శాతం హామీలను అమలు చేశామని తెలిపారు.ఇది మంచి ప్రభుత్వం ఇదేనని సగర్వంగా చెప్పుకొనే స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలో అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.3వేలు ఉన్న పెన్షన్ ను 4వేలకు పెంచి ఒకేరోజులో 66 లక్షల కుటుంబాలకు 4400 కోట్లు లబ్ధిదారులకు అందజేస్తోందని తెలిపారు. ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా రూ.13వేలు తల్లి ఖాతాలో డబ్బులు అందజేశామన్నారు. అంతేకాక పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాం దుస్తులు, మధ్యాహ్నం భోజనం ద్వారా విద్యార్థులకు సన్న బియ్యం, నాణ్యమైన ఆహారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ఏడాదిలో దీపం పథకం ద్వారా మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేసే కార్యక్రమాన్ని కూడా చేపట్టామన్నారు. జగన్ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ని రద్దు చేశామన్నారు. అంతే కాకుండా మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేసే కార్యక్రమాన్ని కూడా చేపట్టామన్నారు.త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మొదటి దశ కింద రూ.7వేలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఎన్నికలకు ముందు టిడిపి మేనిఫెస్టో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర్ ,టీడీపీ సీనియర్ నాయకులు కేశవరెడ్డి, మంజునాథ్ రెడ్డి ,సలాం, గడ్డం రమణారెడ్డి, బుట్టి నాగభూషణం ,రామచంద్ర ,నాగరాజు, పాపారాయుడు, రషీద్ ఖాన్, గన్రెడ్డి శివారెడ్డి, అరవింద్ , అభినయ్, తెలుగు మహిళా నాయకురాలు మణి కుమారీ కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు చెల్లించాల్సిన సిఎంఆర్ బకాయిలు తక్షణ చెల్లింపు కోసం తహసిల్దార్ గారికి వినతిపత్రం సమర్పించిన

- మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి



**జనసముద్రం న్యూస్: బిక్కవోలు, జూలై: 02**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటలకు బిక్కవోలు మండల తహసిల్దార్ కార్యాలయంలో ధాన్యం అమ్మిన రైతులకు రావలసిన సీఎంఆర్ బకాయిలు తక్షణమే చెల్లించాలని.గత సంవత్సరం మరియు ప్రస్తుత సంవత్సరం కలిపి “అన్నదాత సుఖీభవ” పథకంలో భాగంగా ఒక్కో రైతుకు ?40,000 ఆర్థిక సహాయం ఇవ్వాలని కోరుతూ, అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మరియు మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బిక్కవోలు మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి తహసిల్దార్కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను పూర్తిగా మోసం చేసింది. ఎన్నికల సమయంలో వాగ్దానించిన అన్నదాత సుఖీభవ కింద ప్రతీ సంవత్సరం ప్రతి రైతుకు రూ.20,000 చొప్పున ఇవ్వాలని చెప్పి, ఇప్పటివరకు ఒక రూపాయి కూడా ఇవ్వలేదని. అలాగే సీఎంఆర్ ద్వారా ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు 24 గంటల్లో డబ్బులు చెల్లిస్తామని చెప్పి, రైతులకు బకాయిలు పెండింగ్లో ఉన్నాయని. ఈ విషయంలో స్పందించాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే పై ఉందని, రైతుల ఆశలు ఆవిరయ్యేలా కాకుండా ప్రభుత్వం నైతిక బాధ్యత తీసుకుని వెంటనే బకాయిలు చెల్లించాలి. లేకపోతే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన ఉద్యమాన్ని ముమ్మరం చేస్తుంది” తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సబ్బేళ్ల కృష్ణారెడ్డి, బిక్కవోలు మండలం కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి ( బుజ్జి) ప్రజాపతినిధులు మరియు బిక్కవోలు మండల వైఎస్ఆర్సిపి నాయకులు, బలభద్రపురం గ్రామ వైస్సార్సీపీ అధ్యక్షులు కొవ్వూరి వెంకటరామారెడ్డి,ఎంపీటీసీ-1 సబ్బేళ్ళ సుజాతావీరరాఘవరెడ్డి,వైస్సార్సీపీ నాయకులు గుబ్బల లాజర్ బాబు,కొనాల రామాకృష్ణారెడ్డి,కర్రి అచ్చిరెడ్డి మరియు కార్యకర్తలు, అభిమానులు రైతులు పాల్గొన్నారు..

# సంతాన వేణుగోపాల జగన్నాథ స్వామి వారి శ్రీ వామనవతారము

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 2 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దత్తత దేవాలయం లక్ష్మీపురం గ్రామంలో కొలవెన్న శ్రీ వేంకటేశ్వర మరియు గోపాల జగన్నాథ స్వామి వారి రథయాత్ర మహోత్సవం దశావతారాలు లొ భాగంగా మంగళవారం నాడు వామనావతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు



# చమర్తి ఆధ్వర్యం లో ఒంటిమిట్ట లో సుపరిపాలన “తొలి అడుగు” కార్యక్రమం,,,

- కొత్త మాధవరం,కొండమాచుపల్లి లో తొలి అడుగు
- హాజరుకానున్న చమర్తి జగన్ మోహన్ రాజు
- మన ప్రభుత్వం చేసిన పథకాలను మనమే ప్రజలకు తెలియజేద్దాం,,,





**ఒంటిమిట్ట,జన సముద్రం న్యూస్ ,జూలై 2:**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం 2వ తేదీ బుధవారం నాడు ఉదయం 8:30 గంటలకు ఒంటిమిట్ట మండలం లోని కొత్త మాధవరం, కొండ మాచుపల్లి లో నిర్వహించడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ ఒంటిమిట్ట మండల అధ్యక్ష కార్యదర్శులు నరసింహారెడ్డి బొబ్బిలి రాయుడు ఓ ప్రకటనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు హాజరుకానున్నారు. కావున ఒంటిమిట్ట మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తొలి అడుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# గోరంట్ల ఒకటో వార్డులో తెల్లవారుగానే నెంబర్ నాగరాజు ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ

**జన సముద్రం న్యూస్,గోరంట్ల, జులై.01.**
శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల లో తెల్లవారగానే పెన్షన్ ల పంపిణీ 1వార్డు లో మెంబర్ నాగరాజు ఆధ్వర్యం లో పంపిణీ ఇదే వార్డు లో ఉంటున్న శ్రీరాములు గత రెండు నెలలు గా ఆసుపత్రిలో అనారోగ్య సమస్య వల్ల ఉండడంతో రెండు నెలలా పెన్షన్ ఒకే సారి పంపిణీ చేయడం జరిగింది ఈ కార్య క్రమంలో వార్డు మెంబర్ నాగరాజు, చంద్ర ,ఆచారి, చంద్ర పాల్గొనడం జరిగింది....



# ఆయుష్ వైద్యాధికారిని సన్మానించిన జనసేన నేతలు

**జనసముద్రం న్యూస్ జులై 1( పామిడి)**
అంతర్జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడుని మంగళవారం జనసేన పార్టీ నేతలు సన్మానించారు అనంతరం జనసేన పార్టీ నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ వ్యవస్థాపకుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుచుకుంటూ సేవ చేస్తే ప్రజల్లో మంచితనం పెంచుకుంటే పదవులైన మంచైనా మని ఇంటి దగ్గరికి వస్తాయన్నారు. పామిడి జనసైనికులు మాత్రం గతంలో కూడా నర్స్ దినోత్సవం పాత్రికేయులు డాక్టర్స్ డే దినోత్సవం జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రధాన కార్యదర్శి షేక్షావలి, జగదీష్, వడ్డే రాము, కత్రిమల సుబ్బు, లాయర్ సతీష్, జమీర్, కాజా, ఆటో సిద్ద, బాబు, సూర్య,రవి, మరియు జనసేన పార్టీ నేతలు పాల్గొనారు.



# ఎస్ యల్ ఫ్ ఆర్ పి లకు ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**రాయచోటి జనసముద్రం న్యూస్ జులై 02**
మంగళవారం రోజు సాయంత్రం రాయచోటి పట్టణం బస్టాండ్ దగ్గర గల మెప్మా ఆఫీసులో ఎస్ఎల్ఎఫ్ ఆర్పీలకు నూతన ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొని.. పురపాలక సంఘం ద్వారా మహిళలకు మెరుగైన సేవలందించాలని కోరారు.. ఈ సందర్భంగా అక్కడికి వెళ్లిన మంత్రిని మెప్మా సభ్యులు ఘనంగా సన్మానించారు....

# క్యాంపు కార్యాలయంలో మంత్రి మండిపల్లి ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా వ్యవసాయ అధికారి..

**రాయచోటి, జన సముద్రం న్యూస్ జూలై,02-**
రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో అన్నమయ్య జిల్లా నూతన వ్యవసాయ అధికారి జి. శివనారాయణ మంత్రిగారిని మర్యాదపూర్వకంగా కలిసి, దృశ్యాలువ, పుష్పగుచ్చంతో సత్కరించారు... ఈ సందర్భంగా మంత్రివర్యులు అధికారులకు జిల్లాలోని రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు.....



# జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు ఆర్థిక సమ్మిళితత్వం కోసం విస్తృత ప్రచారం చేయాలి.....

- గ్రామపంచాయతీలలో ప్రత్యేక క్యాంపు ల ద్వారా ప్రధానమంత్రి అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి....
- ......జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి జనసముద్రం న్యూస్, జూలై 02:**
జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు ఆర్థిక సమ్మిళితత్వం కోసం విస్తృత ప్రచారం చేయాలని జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ వారి ఆధ్వర్యంలో రూపొందించిన ఆర్థిక సమ్మిళితత్వం పై గోడపత్రికను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మంగళవారం సాయంత్రం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో జరగబోయే ప్రచార కార్యక్రమాలను ప్రతి గ్రామ పంచాయితీలో ప్రత్యేక క్యాంపుల ద్వారా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమ యోజన ప్రధానమంత్రి సురక్ష యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర పథకాలను ప్రజలందరికీ తెలియజేసేలా చర్యలు తీసుకొని ఆర్థిక సమ్మిళితత్వాన్ని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం ,జూలై 02.2025

# బూదరాళ్ళ పంచాయతీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## బీజేపి మండల వైస్ ప్రెసిడెంట్ బూదరాళ్ళ పంచాయతీ శక్తి కేంద్రాం ఇన్చార్జి కొర్రా త్రీనాథ్,బూదరాళ్ల పంచాయతీ పీసా కమిటీ కార్యదర్శి కొర్రా కొండబాబుడిమాండ్

**జనసముద్రం న్యూస్ జూన్ 2**

అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం పరిధిలో 33 పంచాయతీలు ఉన్నాయి. మండలం మొత్తం అధిక జనాభా కలిగిన పంచాయతీలో బూదరాళ్ళ పంచాయతీ ఒకటి. ఇక్కడ 38 గ్రామాల్లో 7వేల మందిజనాభా ఉండగా, దాదాపు 6 వేల పైగా ఓటు హక్కు కలిగి ఉన్నారని బీజేపి మండల వైస్ ప్రెసిడెంట్ బూదరాళ్ళ పంచాయతీ శక్తి కేంద్రాం ఇన్చార్జి కొర్రా శ్రీనాథ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొయ్యూరు మండలంలో మేజర్ పంచాయతీగా పిలవబడే బూదరాళ్ళ పంచాయతీలోని గ్రామాలు మొత్తం ఘాటి పైనే ఉన్నాయని,పంచాయతీ ఎక్కడో మూలన ఉన్నందున పంచాయతీ అధికారులు,అటు ప్రజలు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారని, చిన్న చిన్న పనులు కోసం పంచాయతీ కేంద్రానికి రావాలి అంటే ఎటువైపు నుంచి రావాలన్న సరైన రోడ్డు సౌకర్యంలేకపోవడంతోచివరిగ్రామాలు రాజులపాడు, కన్నవరం ఇలా చాలా గ్రామాల్లో రహదారి



సౌకర్యాలు లేవని అన్నారు. పంచాయతీ కేంద్రంలో రైతు భరోసా ఈకేవైసి చేయించు కోవాల్సిన అవసరం వచ్చిన,తల్లికి వందనం,పి.యం జన్మన్ గృహాల నిర్మాణం కోసం ఏదైనా చిన్న సమస్య ఉంటే ఆ పనుల కోసం పంచాయతీ కేంద్రానికి రావాలంటే ఇబ్బందేనని, సచివాలయానికి రావాలంటే ఒక్కో గ్రామం సుమారు 15-20 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలే ఎక్కువ ఉన్నాయని ఆయన అన్నారు. దీంతో ఇబ్బందులు తప్పడం లేదని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు.బూదరాళ్ళ పంచాయతీలో పూర్తి స్థాయిలో హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ లేకపోవడం వల్ల కొత్తగా పి.యం జన్మన్ పక్కా గృహాలు నిర్మించుకుంటున్న లబ్ధిదారులు బిల్లు విషయంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొర్రా త్రీనాథ్ అన్నారు.ఆ పనులను ఏఈ, జేఈ దగ్గర వెళ్ళిపనులను చేయించుకోవాలంటే చాలా కష్టమని,అలాగే అగ్రికల్చర్ అసిస్టెంట్ ఉద్యోగులు కూడా లేరని ఆయన అన్నారు.దీని కారణంగా చాలా గ్రామాల్లోఉన్న రైతులు ఈకేవైసి చేయించుకోవడానికి అవస్థలు పడుతున్నారని,అన్నదాత సుఖీభవ డబ్బులు జమ కావడానికి అనర్హతకు గురి కావడం తప్పదు అని పంచాయతీ పీసా కమిటీ కార్యదర్శి కొర్రా కొండబాబు,బీజేపి మండల వైస్ ప్రెసిడెంట్ బూదరాళ్ళ పంచాయతీ శక్తి కేంద్రాం ఇన్చార్జి కొర్రా త్రీనాథ్ అన్నారు.కావున ప్రభుత్వం స్పందించి కొయ్యూరు మండలంలో పంచాయతీలలో నెలకొన్న సమస్యలనుపరిష్కరించాలని,ముఖ్యంగామారుమూల పంచాయతీ అయిన భూదరాళ్ల పరిధిలోగల గ్రామాలసమస్యలనుపరిస్కరించాలనితెలియజేసారు.

# శిదిలావస్థకు చేరుకున్న చిట్టెంపాడు ప్రైమరీ పాఠశాల: వర్షం కురిస్తే భవనం జలమయం.

**జనసముద్రం న్యూస్, జూన్ 2**

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని కొయ్యూరు మండలం,చిట్టెంపాడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థలో ఉండటం వల్ల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.వర్షాకాలంలో పాఠశాల భవనం పైకప్పు కారడం వల్ల తరగతి గదుల్లో నీరు చేరి, విద్యార్థులుకూర్చోవడానికికూడాస్థలంలేకుండాపోతోందని.సిమెంట్పెచ్చులుఊడిపడుతున్నాయని,భవనం ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని ప్రజా సంకల్ప వేధిక,రాష్ట్ర యాంటీ కరప్షన్ ఫోర్స్ సహాయ కార్యదర్శి,అల్లూరి జిల్లా యు. తలుపులు,పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ఈపరిస్థితివిద్యార్థులభద్రతకుముప్పుకలిగిస్తున్నందున ,వారు భయాందోళనలతో చదువుకోవాల్సి వస్తోంది. ఈశిథిలభవనంలోచదువు చెప్పడం ఉపాధ్యాయులకు కూడా సవాలుగా మారింది. తడిగా ఉండే తరగతి గదులు,అనుకూలం కాని వాతావరణం వల్ల బోధనా ప్రక్రియ సమర్థవంతంగా సాగడం లేదు.దీనివల్ల ఉపాధ్యాయులునిరుత్సాహానికి గురవుతున్నారని,వారి బోధనా నాణ్యతపై ప్రతికూల ప్రభావం పడుతోందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.
ఇటువంటి పరిస్థితులు విద్యార్థుల చదువుపై దీర్ఘకాలిక ప్రభావం చూపే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
పాఠశాలలువిద్యార్థులకుఆహ్లాదకరమైన,సురక్షితమైన వాతావరణాన్ని అందించాలి. అయితే,చిట్టెంపాడు ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రస్తుత స్థితి ఈ లక్ష్యానికి పూర్తి విరుద్ధంగా ఉంది. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. పాఠశాల భవనాన్ని బాగు చేయడం లేదా కొత్త భవననిర్మించడం,వర్షాకాలంలోనీరు లీక్ కాకుండా తగినఏర్పాట్లు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని హ్యూమన్ రైట్స్ డైరెక్టర్ బి మహేష్,హ్యూమన్ రైట్స్



వర్కింగ్ప్రెసిడెంట్డి.సింహాచలం,అలాగేతల్లిదండ్రులు డిమాండ్

# సంతృప్తికరమైన రెవెన్యూ సేవలుప్రజలకూ అందించండి:జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

**జనసముద్రం న్యూస్,జూన్ 2**

పాడేరు,,ప్రజలకు సంతృప్తికరమైన రెవెన్యూ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అక్రమాలకుపాల్పడితేకఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ సదస్సులు జరిగి 6 నెలలు గడిచినామ్యుటేషన్లు పరిష్కరించ లేదని తాహాశీల్దారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు.
కలెక్టరేట్ వీడికాన్ఫరెన్సు హాలు నుండి సబ్ కలెక్టర్లు, 22 మండలాల రెవెన్యూ అధికారులతో పిజి ఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కారం, మ్యుటేషన్లు, భూముల రీసర్వే,రెవెన్యూ సమస్య పరిష్కారంపై మంగళవారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 368 రెవెన్యూ సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని పేర్కొన్నారు.
సచివాలయంలో రెవెన్యూ సేవలు ప్రజలకు సక్రమంగాఅందిండంలేదనిఆగ్రహం వ్యక్తం చేసారు. ఎపిసేవాసర్వీసెస్ వెబ్సైట్లో నేటికి పరిష్కరించవలసిన ఫిర్యాదులు ఎన్ని ఉన్నాయని ఆరాతీసారు.
పిజి ఆర్ ఎస్, రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి తాహాశీల్దారులు చొరవ చూపించాలన్నారు. ప్రతీ వారంసమస్యలుపరిష్కారానికి క్షేత్రస్థాయి సిబ్బందితో రివ్యూ చేసి ఈనెలాఖరునాటికి పూర్తి చేయాలన్నారు.
మూడు విజన్లలోని సబ్ కలెక్టర్లు సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టాలని చెప్పారు. మ్యుటేషన్ల



ప్రక్రియ సక్రమంగా జరగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేసారు. రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని చెప్పారు. రీ సర్వే వేగంగా జరిపించాలని ఆదేశించారు.

**వర్షాలకు ప్రజలు అప్రమత్తం**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉంటాలన్నారు. మట్టి ఇళ్లు, కచ్చా ఇళ్లలోఉన్నవారినిపక్కాగృహాలకు తరలించాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కాజ్ వేలను గుర్తించి నివేదించాలన్నారు. కొట్టుకుపోయిన కాజ్ వే e వద్ద ప్రమాదకర బోర్డులు, రెడ్ రిబ్బన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రజలు గెడ్డలు, వాగులు దాటవద్దని సూచించారు.
వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాటర్స్ పాల్స్కు పర్యాటకులకు మధ్యాహ్నం నుండి పర్యాటకులను కూడదని తాహాశీల్దారులకు సూచించారు.
అప్రమత్తంగా ఉండాలన్నారు. వాటర్ ఫాల్స్కు అనుమతించజాయింట్ కలెక్టర్ డా. ఎం. జె.
అభిషేక్ గౌడ మాట్లాడుతూ భూముల రీ సర్వే ప్రక్రియ ఈనెల 15 తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. భూములు రీ సర్వే పకడ్బందీగా చేయించ వలసిన బాధ్యత తాహాశీల్దారులపైనే ఉందన్నారు. రీ సర్వే చేయడానికి 13 నోటిఫికేషన్ ఎందుకు జారీ చేయడం లేదని ప్రశ్నించారు. 13 నోటిఫికేషన్జారీసమస్యలు, సాంకేతిక సమస్యలుంటే సబ్కలెక్టర్దృష్టికితీసుకుని వెళ్లి పరిష్కరించాలన్నారు. పెదబయలు,జి.మాడుగలమారేడు మిల్లి మండలాల్లో రీ సర్వే, 13 నోటిఫికేషన్ జారీపై సంతృప్తి వ్యక్తం చేసారు. రెవెన్యూ సమస్యలు పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. అదే విధంగా పి జి ఆర్ ఎస్లో చూపించాలని స్వీకరించిన ఫిర్యాదులను త్వరత్వరగా పరిష్కారం చెప్పారు. అర్జీదారులతో రెవెన్యూ అధికారులు మర్యాద పూర్వకంగా మెలగాలన్నారు. గ్రామ పంచాయతీల నుండి వచ్చిన ఫిర్యాదులపై వి ఆర్ ఓలతో సమీక్షించాలని సూచించారు.
ఈ వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, డి ఆర్ ఓ కె. పద్మావతి, వర్చువల్గా రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, 22 మండలాలతాహాశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# శిరిగిరిపాడు నుంచే టీడీపీ ఇంటింటికి శ్రీకారం..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, జూలై 2, వెల్దుర్తి మండలం**

టీడీపీ పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు నెల రోజులు పాటు నిర్వహించే “సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ పార్టీ శ్రేణులకు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. 2.7.2025 అనగా బుధవారం ఉదయం 8.30 నిమిషాలకు వెల్దుర్తి మండలం లోని శిరిగిరిపాడు గ్రామం నుండి ఇంటింటికి టీడీపీ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించేందుకే ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని అధిష్టానం రూపొందించిందని వివరించారు. అలానే “మై టీడీపీ” యాప్ ను ప్రతిఒక్కరూ డౌన్ లోడ్ చేసుకుని.., పార్టీ కేడర్ చేస్తున్న పనులను అందులో అప్లోడ్ చేయాలని ఆయన చెప్పారు. ఏడాది పాలనను ఈ నెల రోజు పాటు నియోజకవర్గ ప్రజలకు వివరించేందుకు యూనిట్, క్లస్టర్, బూత్ ఇంచార్జ్ లు, గ్రామ, వార్డు, మండల, నియోజకవర్గ స్థాయి కమిటి సభ్యులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్తకర్తలు కలిసికట్టుగా పని చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు.



# మాచర్ల లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పాల్గొన్న కొమెర దుర్గారావు పలువురు టీడీపీ నాయకులు

**జనసముద్రంన్యూస్, జూలై 2 , మాచర్ల :**

1-7-2025 మంగళవారం మాచర్ల పట్టణం లో మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, కొమెర శ్రీను, కొమెర సాంబ , బత్తుల దుర్గారావు పాల్గొని పింఛన్లు అందజేయడం జరిగింది.



# ఘోర ప్రమాదం పాశ మైలారంలో: షాకింగ్ విషయాలు



**జనసముద్రం న్యూస్, సంగారెడ్డి జిల్లా, క్రైమ్ రిపోర్టర్: . జూలై 2**

సంగారెడ్డి జిల్లా పాశ మైలారంలో జరిగిన రియాక్టర్ పేలుడు ఘటనకు సంబంధించి కొన్ని విషయాలు షాక్కు గురి చేస్తున్నాయి. ఎయిర్ వాక్స్ డ్రయ్యర్ సమీపంలో విధులు నిర్వహిస్తున్న వారు చనిపోతే, వారి బూడిద కూడా దొరకదని అధికారులు అంచనా వేస్తున్నారు. పేలుడు తీవ్రతతో ఎముకలతో సహా సజీవ దహనం జరిగే అవకాశం ఉందని వారు వెల్లడించారు.
ఇదిలా ఉంటే, ప్రమాదం జరిగిన పరిశ్రమ వద్ద తమ కుటుంబ సభ్యుల ఆచూకీ కోసం గంటల తరబడి ఎదురు చూస్తున్న దృశ్యాలు హృదయ విదారకంగా మారాయి.

# ఇంద్రోజ్ విక్రమ్ చారి మృతి బాధాకరం

**- విద్యుత్ ఘాతంతో మృతి చెందిన విక్రమ్ చారి కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకోవాలి**
**- బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**జనసముద్రం న్యూస్,జూలై 2 నల్గొండ డిస్టిక్ ఇన్చార్జి ఎండి.తన్వీర్. దేవరకొండ**

దేవరకొండ మండలం గొట్టిముక్కల గ్రామానికి చెందిన ఇంద్రోజ్ విక్రమ్ చారి మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ ఘాతంతో మృతి చెందిన విక్రమ్ చారి మృతదేహానికి నివాళులర్పించారు అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
విద్యుత్ఘాతంతోమృతిచెందిన విక్రమ్ చారి కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకోవాలి ఆయన కోరారు విక్రమ్ చారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.



ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు ఆయనవెంట బిఆర్ఎస్ నాయకులు సోనగంటిగోవర్ధనాచారి రామలింగం,మద్రు రామారావు, రమావత్ కొండల్ నాయక్, బొడ్డుపల్లి కృష్ణ,సిమర్ల కృష్ణ యాదవ్,వీరమల్ల వెంకటయ్య,సోనగంటి కొండల్ చారి, రమావత్ మాంత్య నాయక్,తదితరులు ఉన్నారు.

# అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య



**జనసముద్రం న్యూస్,మదనపల్లి (గుర్రంకొండ), జులై 2:**

సంబేపల్లె మండలం నారాయణరెడ్డిగారిపల్లె పంచాయతీ కొండా వాండ్లపల్లెకు చెందిన శ్రీనివాసులు రెడ్డి వ్యవసాయం కోసం అప్పులు చేశాడు. దీంతో తీవ్ర ఒత్తిడికి లోనై ఈ నెల 27న ఇంటి నుంచి వెళ్లిపోయాడు. గుర్రంకొండ మండలం చెర్లోపల్లె పంచాయతీ సూరప్పగారిపల్లె హంద్రీ-నీవా కాలువ సమీపంలో ఓ చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు సోమవారం సమాచారం అందించడంతో అక్కడికి చేరుకొన్న పోలీసులు మృతుడు శ్రీనివాసులరెడ్డిగా గుర్తించి కేసు విచారణ చేపట్టారు.

# కొత్లాపూర్ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూలై 2)**

తాండూరు మండలం కొత్లాపూర్ (ఖుర్దు) గ్రామంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని,కర్ణాటక మాజీ మంత్రి అరవింద లింబావళితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.అనంతరం ఆలయ ఈవో,అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రిని ఘనంగా సన్మానించి వేద మంత్రాలతో ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమములో డీసీసీబీ వైస్ చైర్మన్ రవిగౌడ్, తాండూరు ఏఎంసీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి,డీపీసీసీ మాజీ సభ్యులు పట్లోళ్ల నర్సిములు,సీనియర్ నాయకులు వడ్డే శ్రీనివాస్,యువనాయకులు రాజు రెడ్డి,మల్ రెడ్డి తధీతరులు పాల్గొన్నారు.

# అంకూరి జ్ఞాణయ్య గారి భౌతిక కాయానికి నివాళులర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జనసముద్రం న్యూస్ జూలై 2 నల్గొండ జిల్లా దేవరకొండ**

దేవరకొండ పట్టణంలోని 17వ వార్డు సంతోషిమాత కాలనీకి చెందిన రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి అంకూరి జ్ఞాణయ్య మరణించిన విషయం తెలుసుకొని ఎమ్మెల్యే నే నావత్ బాలునాయక్దేవరకొండ పట్టణంలోని వారి స్వగృహంలో అంకురి జ్ఞాణయ్య భౌతిక కాయానికి నివాళులర్పించి, బాధిత కుటుంబానికి పరామర్శించివారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనుస్ నాయకులు ప్రజా ప్రతినిధులుయువజనకాంగ్రెస్నాయకులుమాజీజెడ్పిటిసి



లు మాజీ ఎంపీపీలు మాజీ ఎంపిటీసీలు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డుల పంపిణీ



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి యలాల్ (జులై 2)**

యాలాల్ మండలలోని గ్రామ పంచాయతీ కార్మికులకు ఎంపీవో యాదయ్య కార్మిక గుర్తింపు కార్డులను పంపిణీ చెసారు.
ఈ సందర్బంగా ఎంపీవో మాట్లాడుతూ కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు ఇచ్చే విదంగా కార్డులను అందించడం శుభ పరిణామం అన్నారు.ప్రభుత్వం సుచించిన గ్రామంలో పనిని శ్రద్దతో చేసి ప్రభుత్వనికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.
ఈ కార్యక్రమములో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కె శ్రీనివాస్ గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులుఆరిఫ్,కార్మికులు షేబ్బీర్,శ్యామమ్మ,అంతమ్మ, చంద్రప్ప,మొగులప్ప, లక్ష్మి, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లా ఎస్పీని కలిసిన ఒంటిమిట్ట టిడిపి నాయకులు



**ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్, జూలై 2 కడప జిల్లా**
ఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ ను మంగళవారంఉదయం ఆయన కార్యాలయంలో రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఒంటిమిట్ట తెలుగుదేశం నాయకులు కొమరా వెంకట నరసయ్య మామిళ్ళ ఈశ్వరయ్య మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీని శాలువాతో పుష్పగుచ్ఛముతో ఘనంగా సన్మానించారు

# పార్టీ, ప్రభుత్వం చంద్రబాబుకు రెండు కళ్ళు ..! : మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, జూలై 2:**
పార్టీ, ప్రభుత్వం రెండు కళ్ళుగా తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భావిస్తారని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండల పరిధిలోని నరమాలపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త మాదరాజు రవికుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా.., టీడీపీ సభ్యత్వ ప్రమాద భీమా ద్వారా వచ్చిన రూ.5 లక్షల నగదు చెక్కును వారి కుటుంబ సభ్యులకు మంగళవారం మండల పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే జూలకంటి అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..,
కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ కేవలం రూ. 100 ల సభ్యత్వ ఇన్సురెన్స్ పథకం ప్రవేశపెట్టి.., కష్టకాలంలో వారి కుటుంబాలను ఎంతగానో ఆదుకుంటుందని ఆయన వెల్లడించారు. ప్రతి ఒక్కరూ క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉండాలని.., అప్పుడే పార్టీ ద్వారా అందించే సంక్షేమ పథకాలు నేరుగా అందుతాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండలం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జమదగ్ని మహాముని - రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం
## -హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన తుంగతుర్తి రవి



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూలై.02)**
జనసముద్రం న్యూస్ పీర్జాదిగూడలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం రోజున జమదగ్ని మహాముని మరియు రేణుకఎల్లమ్మతల్లికళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది.
ఈ శుభవేళలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతోకార్పొరేషన్‌పరిధిలోనిప్రజలుఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నాం. ధార్మిక కార్యాచరణల ద్వారా సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం పెరుగుతుంది అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సోమయ్య,మహేష్,తిరుమలేష్,నరేష్, రాజు శ్రీనివాస్,ఆలయ కమిటీ సభ్యులు,విష్ణు గౌడ్ పలువురుఆలయకమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ రైస్ తండ్రి జమీల్ రహమ్మద్ ను పరామర్శించి మనోధైర్యం కల్పించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**జనసముద్రం న్యూస్ నల్గొండ ,దేవరకొండ జూలై 2**
దేవరకొండ పట్టణంలోని 4వ వార్డుకి చెందిన మాజీ కౌన్సిలర్‌రైస్‌తండ్రిజమీలన్‌రహమ్మద్ రోడ్డు ప్రమాదంలో గాయాలై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న
సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారిని పరామర్శించి మనోధైర్యం కల్పించడం జరిగింది వారితో పాటు పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యునూస్,నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘన స్వాగతం పలికిన టి ఆర్ వి కె ఎస్ యూనియన్ నాయకులు.



**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి )**
జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ రథసారథి ఎస్ సుదర్శనం బదిలీపై జగిత్యాలకు విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విద్యుత్ కార్మిక సంఘం టి ఆర్ వి కె ఎస్ యూనియన్ తరపున కలిసి శుభాకాంక్షలు తెలిపారు వివిధ కార్మికుల సమస్యలపై చర్చించడం ఎస్ సానుకూలం స్పందించారు
త్వరలో సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఇందులో జగిత్యాల జిల్లా అధ్యక్షులు వేణు జిల్లా కార్యదర్శి రాజా జగిత్యాల డివిజన్ అధ్యక్షులు సతీష్ కార్యదర్శి మధు మెట్పల్లి డివిజన్ అధ్యక్షులు దేవరాజు కార్యదర్శి శ్రీధర్ సిటీ సర్కిల్ ప్రెసిడెంట్ సతీష్ కార్యదర్శి చంద్రశేఖర్ కార్మికులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేను కలిసిన ట్రస్మా జిల్లా కమిటీ





**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**
నూతనంగా ఎన్నికైన యాదాద్రి భువనగిరి జిల్లా గుర్తింపు పొందినపాఠశాలల యాజమాన్య సంఘం శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నీ మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై చర్చించారు.
జూలై రెండో శనివారం భువనగిరిలో నిర్వహించనున్న విద్యాసదస్సుకుముఖ్యఅతిథిగా హాజరుకావాలని కోరారు.
ఈ సందర్భంగా శాసనసభ్యులు అనిల్ కుమార్ ని సన్మానించారు.
కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మెరుగు మధు, జిల్లా అధ్యక్షులు పాలకూర్ల వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు, తుంగతుర్తి రంగారావు కోశాధికారి పాండు, సింగన బోయిన సత్యనారాయణ, పూర్ణచందర్, కసుల వెంకన్న కాట చిన్నప్ప, చిన్నన్ సురేష్, తోటకూర యాదయ్య పోచంపల్లి చారి, తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందిస్తాం: ఎస్ బి ఐ చీఫ్ మేనేజర్ ఎం. సతీష్ కుమార్



**జనసముద్రంన్యూస్, జూలై 2, మాచర్ల :**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో ఎస్ బి ఐ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలను అందిస్తామని, ఎస్ బి ఐ మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఎం.సతీష్ కుమార్ అన్నారు. 1.7.2025 అనగా మంగళవారం ఉదయం ఎస్ బి ఐ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బ్రాంచి ఆవరణలో ఖాతాదారుల సమక్షంలో కేక్ కట్ చేసి బ్యాంక్ ఉద్యోగులకు, ఖాతాదారులకు శుభాకాంక్షలు తెలిపారు.
అనంతరం ఖాతాదారులతో జరిగిన సమావేశంలో చీఫ్ మేనేజర్ సతీష్ కుమార్ మాట్లాతుడూ ఎస్బీఐ బ్యాంక్ఎలా ఏర్పడిందనే వివరాలను తెలియజేశారు. ఖాతా పుస్తకాల నిర్వహణ నుండి నేడు కంప్యూటర్ ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. కరెంట్ ఖాతాలు, పర్సనల్ ఖాతాలు, ఉద్యోగులకు శాలరీ ఖాతాలు ఇలా రకరకాల ఖాతాలతో ఖాతాదారులకు సేవలు అందిస్తున్నట్లు వివరించారు. ప్రజలు నాడు భద్రత కొరకు నగదు డిపాజిట్ చేయటం, విత్ డ్రాలకు పరిమితమైనట్లు తెలిపారు. నేడురుణసౌకర్యాలుకూడరకరకాలుగా విస్తరించినట్లు తెలిపారు. ఖాతాదారులకు తక్కువ ప్రీమియమ్ తో భీమా, ప్రమాద భీమా లాంటి సౌకర్యాలను కూడ అందిస్తున్నట్లు తెలిపారు. వ్యాపారులకు ఓడి సౌకర్యం కల్పించి తక్కువ వడ్డీతో వారి వ్యాపార ఉన్నతికి సహకారం అందిస్తున్నట్లు వివరించారు. మరింత మెరుగైన సేవలను తమ ఖాతాదారులకు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం గావించారు. అనంతరం ఖాతాదారులకు, సిబ్బందికి కేక్, మిఠాయిలను పంపిణి చేసి తమ ఆనందాన్ని వారితోపంచుకున్నారు.కార్యక్రమంలోబ్యాంక్ అధికారులు, సిబ్బంది ఆశోక్ కుమార్, సునీల్ కమార్,పున్నారావు,యశ్వంత్,రాజన్, చంద్రమోహన్, బాబునాయక్, రత్నశ్రీ, శిరిషా, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా సిగా సి కెమికల్ ఫ్యాక్టరీ లో మరణించిన కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్ గ్రేసీయా ఇవ్వాలి.

**- నాణ్యత పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కెమికల్ ఫ్యాక్టరీని సీజ్ చేయాలి.**
**- ఐ కృష్ణ. ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర నాయకులు కామ్రేడ్ హలవత్ లింగన్న జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పర్వత కోటేష్**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జులై 2**
మహబూబాబాద్ జిల్లా సంగారెడ్డి జిల్లా పాశ మైలారం లో భవనం కూలి 37 మంది కార్మికులు మరణించారు మరి కొంత మంది కార్మికులు క్షత గాత్రులైనారు దీనికంతటికి ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణంగా భావించాలని అట్టి ఫ్యాక్టరీ పై అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వివేకానంద సెంటర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు కామ్రేడ్ హలవత్ లింగన్న జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్ లు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలోని సీగా సి కెమికల్ ఫ్యాక్టరీ లో 37 మంది కార్మికులు మరణించారు దీనికి ప్రధాన కారణం ఆ ఫ్యాక్టరీ పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే నని తగిన జాగ్రత్తలు తీసుకోక పోవడం వలన 37 మంది కార్మికులు మరి కొంతమంది కార్మికుల క్షతగతులు కావడానికి ప్రధాన కారణం అయ్యారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మరణించిన కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా తో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సౌకర్యంకల్పించాలనివారినీ ఆర్థికంగా ఆదుకోవాలని ప్రమాదానికి కారణమైన సిగా సి కెమికల్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని వారు డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జబ్బర్ కోశాధికారి తెలబోయిన లక్ష్మయ్య జిల్లా నాయకులు తెల బోయిన కృష్ణ సురేష్ లింగన్న జయశంకర్ వేణుగోపాల్ వెంకటేశ్వర్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జులై 2 న రేపు సిపిఐ పట్టణ 14వ మహాసభను జయప్రదం చేయండి
## సిపిఐ 11, 12, తలారి వెంకటేశ్వర్లు శాఖ మహాసభల్లో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి పిలుపు





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జూలై 2**
మహబూబాబాద్ జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాద్ సిపిఐ పట్టణ 14వ మహాసభ జులై రెండున రేపు ఉదయం 10 గంటలకు స్థానిక జిల్లా కేంద్రంలోని పేరాల కట్టయ్య ఫంక్షన్ హాల్ (అమరజీవి దాస్యం రామ్మూర్తి ప్రాంగణం ) లో జరగనుందని ఈ మహాసభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలోపాల్గొనిజయప్రదంచేయాలనిపిలుపునిచ్చారు పట్టణంలోని30 శాఖల మహాసభలు నిర్వహించుకుని రేపు పట్టణ మహా సభ నిర్వహించబోతున్నామని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ పట్టణ మహాసభల్లోప్రజా సమస్యలపై చర్చించి పోరాటాలకు సిద్ధం చేస్తామన్నారు రాబోవు 2025 మున్సిపాలిటీ ఎన్నికల్లో మెజార్టీ వార్డులు గెలవడానికి చర్చించి ముందుకు పోతామన్నారు దేశంలో 100 సంవత్సరాలు కలిగిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అన్నారు భారత స్వాతంత్ర ఉద్యమంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో మానుకోట జిల్లా ఏర్పాటు ఉద్యమంలో అనేక ఉద్యమాలలో సిపిఐ చేసిన పోరాటాలు మరువలేను అని రానున్న కాలంలో సిపిఐని ఆదరించాలని
ఈ మహాసభలలో పెరుగు కుమార్ దేశ పల్లి నవీన్ వెలుగు శ్రావణ్ ఆబోతు అశోక్ చిలువేరు వికాస్ ఐలయ్య సూరయ్య అన్వర్ జానీ నరసమ్మ రాంప్రసాద్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# మూడు నెలలుగా జీతాలందని పంచాయతీ కార్మికులు

**కొత్తగూడ జనసముద్రం న్యూస్ (జులై 2)**
మండలంలోని24 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు జీతాలు అందక మూడు నెలలుగా అవస్థలు పడుతున్నారు వారికిచ్చే చాలీచాలని జీతం కూడా సమయానికి అందక కార్మికులు ఇబ్బంది పడుతున్నారు
ప్రతినిత్యం ఉదయం లేస్తే మొదలు సాయంత్రం వరకు గ్రామంలో పారిశుద్ధ్య మరియు ఇతర పనులు వివిధరకాలపన్నులువసూలు చేసే గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు అందరికీ సకాలంలో జీతాలు చెల్లించాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు
గత ప్రభుత్వం తీసుకువచ్చిన 51 జీవో తో కార్మికుల బ్రతుకుల ను అస్తవ్యస్తం చేసి అన్ని కేటగిరీలను కలిపి MPW (మల్టీ పర్పస్ ) విధానాన్ని తీసుకువచ్చి కార్మికులకు తీరని అన్యాయం చేసింది పన్నులు వసూలు రికార్డులు రాయడం లాంటి పనులు చేసే కారోబార్లను సైతం వర్కర్లుగా చేసి కార్మికుల మనోభావాలను దెబ్బతీసినది ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికుల పట్ల సానుకూలత చూపించి వారి ఉద్యోగానికి భద్రత కల్పించి కారోబార్లకు ప్రత్యేక హోదా కల్పించి 51 జీవోను రద్దు పరచి ప్రతినెలనెలా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు అందించాలి అని కోరుకుంటున్నాము
కార్మికుల బ్రతుకుల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం ముస్కు రమేష్ జిల్లా నాయకులు,కారోబార్ఎద్దులపల్లిమండలంకొత్తగూడ జిల్లా మహబూబాబాద్ కల్తీ రమణయ్య , మండలఅధ్యక్షులు, కారోబార్ వేలుబెల్లి కొత్తగూడ మండలం మహబూబాబాద్ జిల్లా

# ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా లోక రమణారెడ్డి











**కోరుట్ల నియోజకవర్గం,**
**(జూలై.02)(జనసముద్రం న్యూస్ ):**
మెట్‌పల్లి పట్టణంలోని ఇబ్రహీంపట్నం జులై 1జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం టియుడబ్ల్యూజె (ఐజేయు)మండలప్రెస్ క్లబ్ ఎన్నికలు మంగళవారం జరిగాయి. మెట్ పల్లి టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరం సంజీవ్, మెట్ పల్లి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షునిగా లోక రమణ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గూడ రమేష్, ప్రధాన కార్యదర్శిగా నేమూరి ఏసురత్నం, కోశాధికారిగా పసునూరి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులను పలువురు పాత్రికేయులు పుర ప్రముఖులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులుగా కల్లెడ వినోద్, సాల్వాల ప్రవీణ్, శ్రీపాద లింబాద్రి, గుమ్మడి లక్ష్మీ నర్సయ్య గౌడ్ తదితరులున్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి స్టీల్ దాతలుగా బోయపల్లి బ్రదర్స్




**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(జులై.02)జనసముద్రం న్యూస్**
పోచారం మున్సిపాలిటీ రాజీవ్ గృహ కల్ప లోని శ్రీ రేణుక ఎల్లమ్మ పోచమ్మ దుర్గమ్మ అమ్మవార్ల నూతన ఆలయ నిర్మాణానికి బోయపల్లి సత్తిరెడ్డి పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి,బోయపల్లి రాజిరెడ్డి ముగ్గురు బోయపల్లి బ్రదర్స్ నూతన ఆలయ నిర్మాణానికి మొత్తం స్టీలు ఇప్పిస్తామని ఒప్పుకున్నారు.
ఈ సందర్భంగా పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామదేవతల ఆలయ నిర్మాణానికి మా వంతు సహకారంతప్పకఉంటుందనిఅమ్మవార్లకరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆయన అన్నారు.
ఈ సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ నూతన ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు బోదాసు సురేషు,ప్రధాన కార్యదర్శి కొమ్ము ప్రశాంత్ మరియు ఆలయ నిర్మాణ కమిటీ ఆర్ జి కె అన్ని యువజన సంఘాల నాయకుల అందరి తరపున వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ ముఖ్య సలహాదారులుగోకారంఆంజనేయులుగౌడ్,ఉపాధ్యక్షులు పరమేష్ గౌడ్,ప్రచార కార్యదర్శి చిన్నపాక సంజయ్‌కుమార్,శివచౌదరి,హెండీగా మధు,అజయ్ యాదవ్,శ్రీనివాస్‌యాదవ్,రవీందర్,సుంచు, సతీష్, రవి,నరేష్,శివ,సాయి,రాహుల్,రమేష్,భార్గవ్‌తదితరులు పాల్గొన్నారు.

# లంబాడి హక్కుల పోరాట సమితి (నంగారాబేరి) ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జులై 2**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సుందరయ్య నగర్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జెండాను ఉమ్మడి జిల్లా ఇన్చార్జి బోడ లక్ష్మణ్ నాయక్ ఎగరవేశారు.
ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి స్ ఆవిర్భావ, జాతీయ అధ్యక్షులు తేజవత్ బెల్లయ్య నాయక్ పుట్టినరోజు సందర్భంగా కేకు ను కట్ చేశారు. 1997లో మాతాండాలో మా రాజ్యం.ఓట్లు మావే సీట్లు మావే. మేమెంతో మాకంత వాటా బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ఏర్పడిన ఎల్ హెచ్ పి ఎస్ చేసిన అనేక పోరాటాల ఫలితంగా త్యాగాల



ఫలితంగా హక్కులను సాధించుకోవడం జరిగిందని నేడు సమాజంలో లంబాడీలకు ప్రత్యేక గుర్తింపు, ఆత్మగౌరవం, హక్కులు, సాధించబడ్డాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో 3000 పైగా తాండాలను గిరిజన గ్రామ పంచాయతీలుగా చేసుకోవడంలో సంఘంవిజయం సాధించిందని 10% రిజర్వేషన్లను కూడా సంఘం సాధించడంలో కీలక పాత్ర పోషించిందని ఈ నేపథ్యంలోనే 8వ షెడ్యూల్లోకి గొరబోలిభాషనుచేర్పించాలనిసంఘంపోరాడుతుంద నిఈఅంశంపైభవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకటి,ఎల్ హెచ్ పీ ఎస్ టౌన్ అధ్యక్షులు మూడు రవి నాయక్ బోడా సేవ్య నాయక్,భూక్యా రమేష్ నాయక్,అజ్మీర శ్రీనివాస్ కూన్సత్ దేవేందర్,భూక్యా రాధా,మూడు కాంతి బోడ రాముదారావత్ నారాయణ భూక్య గణేష్ తదితరులు పాల్గొన్నారు

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పరిశీలన సిసి రోడ్లు పనులు మౌలిక సదుపాయాలు శంకుస్థాపనలు.

## భూనిర్వాసితుల కేటాయించిన ఆర్ అండ్ ఆర్ కాలనీలో అభివృద్ధి అధికారులతో సమీక్ష సమావేశం.:ఎమ్మెల్యే కుంభం

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

భువనగిరి జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయంలో నూతన సిసి రోడ్ పనులకు ఇతర మౌలిక సదుపాయాలకు శంకుస్థాపన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అనంతరం బస్వాపురం భూనిర్వాసితుల కేటాయించిన ఆర్ అండ్ ఆర్ కాలనీలో అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఇతర జిల్లా అధికారులతో పరిశీలించారు.
వారి వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవోకృష్ణారెడ్డి,జిల్లాఅధికారులుజిల్లా గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ . పోత్నాక్ ప్రమోద్ కుమార్.



పోతంశెట్టి వెంకటేశ్వర్లు. కూర వెంకటేష్. బర్రె జహంగీర్. తాంగేళ్లపల్లి రవి కుమార్. పిన్నం రాజు. పిట్టల బాలరాజ్. మంగ ప్రవీణ్. చిక్కుల వెంకటేష్. ప్రదీప్ సలావుద్దిన్. ఈరపాక నర్సింహా. జగన్.



కైరం కొండ వెంకటేష్ వడిచర్ల కృష్ణ యాదవ్ ఆదినారాయణ సోమయ్య సమీర్ అఫ్రోస్ బుర్హాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ వెంటనే అమలు చెయ్యాలి:-రాజేష్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి

**యాదాద్రి భువనగిరి జిల్లా**
**(జులై.02)జనసముద్రం న్యూస్**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎల్ హెచ్ పి ఎస్ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా గిరిజన బాలికల హాస్టల్ దగ్గర ఎల్ హెచ్ పి ఎస్ (లంబాడి హక్కుల పోరాట సమితి)రాష్ట్ర కార్యదర్శి దీరావత్ రాజేష్నాయక్ జండాఆవిష్కరణ చెయ్యడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు పరచడం చాలా నిర్లక్ష్యంగా చేస్తుంది అని,గిరిజన వర్గాల వారికి మంత్రి పదవిలో స్థానం కల్పించకపోవడం చాలా బాధాకరం,ఎస్టి కార్పొరేషన్ కింద గిరిజన వర్గాల వాళ్లకు రాజీవ్ యువ వికాస్ స్కీమ్ కింద



ఎలాంటి షరతులు లేకుండా లోన్ మంజూరు చేయాలనిడిమాండ్ చేస్తున్నామన్నారు.
ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్,జిల్లా ఇంచార్జి భాస్కర్ నాయక్,ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట ఉపాధ్యక్షుడు రాములు నాయక్,పట్టణ అధ్యక్షుడు మోహన్ నాయక్, జిల్లా నాయకులు నరసింహ నాయక్,గిరిజన విద్యార్థులు తదితరులు పాల్గొనారు.

# మంత్రి సీతక్కను అభినందించిన కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవి.

## తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న పథకాలు భారతదేశానికి రోల్ మోడల్ కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవి.

**(జులై.02)జనసముద్రం న్యూస్**

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కేంద్ర మహిళాశిశుసంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవితో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క భేటీ అయ్యారు. మహారాష్ట్ర నుంచి ఢిల్లీకి తిరుగు ప్రయాణమైన కేంద్ర మంత్రి కాసేపు శంషాబాద్ లో ఉన్న క్రమంలో కేంద్ర మంత్రిని మహిళా సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్ తో కలిసి సీతక్క పలు అంశాలపై చర్చించారు. సందర్భం మంత్రి సీతక్క రాష్ట్రంలో అమలవుతున్నపథకాలవివరాలతోకూడినవినతిపత్రా న్ని కేంద్ర మంత్రికి అందజేశారు. ఆరోగ్యలక్ష్మి, పోషణ్ 2.0, సంక్షేమ అంగన్వాడీ వంటి పథకాల ద్వారా తెలంగాణలో మహిళా, శిశు సంక్షేమానికి ప్రభుత్వం అధిక నిధులు వెచ్చిస్తోందని ఆమె తెలిపారు.ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా అంగన్వాడీ ఉద్యోగులకు పదవీ విరమణ ప్రయోజనాలు కల్పిస్తున్న విషయాన్ని కేంద్ర మంత్రికి వివరించారు.




అలాగే అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల జీతాల్లో కేంద్ర వాటాను పెంచాలని కోరారు. అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ. 10,950, రూ.6450 చెల్లిస్తుండగా కేంద్రం తన వాటాగా నామమాత్రంగా కేవలం రూ. 2700, రూ.1350 మాత్రమే చెల్లిస్తుంది. మొత్తాన్ని పెంచాల్సిన అవసరాన్ని కేంద్ర మంత్రికి సీతక్క వివరించారు. దీంతోపాటు రాష్ట్రంలో 11 వేలకుపైగా అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, సొంత భవనాల నిర్మాణానికి కేంద్ర నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణీలకు బాలింతలకు 200 ఎంఎల్ విజయ మిల్క్ ను అందిస్తున్నామని.
త్వరలో చిన్నారులకు సైతం పథకాన్ని వర్తింప చేసే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని.కేంద్ర ప్రభుత్వం తన వంతు సహకారం అందించాలని మంత్రి సీతక్క కోరారు.మంత్రి సీతక్క వినతులను కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవి సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న పథకాలు అభినందనీయం అని ప్రశంసించారు. దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్రాల మహిళా శిశు సంక్షేమ మంత్రులు, అధికారులతో కలిసి తెలంగాణలో జాతీయ సదస్సు నిర్వహించి ఇక్కడి బెస్ట్ ప్రాక్టీస్ ను ఇతర రాష్ట్రాలకు పరిచయం చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి అధిక నిధుల మంజూరుపై నిర్ణయం తీసుకుంటామని కేంద్ర మంత్రి అన్నపూర్ణ దేవి హామీ ఇచ్చారు.

# సమస్యల సాధనకు ఉద్యమాలు నిర్వహిస్తాం



.కొత్త లింగాల్లో ఎల్ హెచ్ పి ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న మంగ్యాజీ నాయక్



విద్యార్థులకు పెన్నులు, నోటుబుక్స్, ఇతర సామాగ్రి పంపిణీ చేస్తున్న దృశ్యం

**కామేపల్లి జనసముద్రం జూలై 2:**

లంబాడీల సమస్యల సాధన కోసం నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వం తక్షణమే లంబాడి భాషను 8వ షెడ్యూల్లో చేర్చాలని ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు బోడ మంగ్యాజీ నాయక్ డిమాండ్ చేశారు.
మంగళవారం మండలంలోని కొత్త లింగాల గ్రామంలో ఎల్ హెచ్ పి ఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం జెండాను మంగ్యాజీ నాయక్ ఎగరవేశారు. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బెల్లయ్య నాయక్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్చేసిస్వీట్లుపంపిణీ చేశారు.
అనంతరంగోవింద్రాలహైస్కూల్,గోవింద్రాల,మంగళి తండా ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు నోటు బుక్స్, పెన్నులు, ఇతర సామాగ్రిని పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంగ్యాజీ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో 40 లక్షల జనాభా కలిగిన లంబాడ సామాజిక వర్గానికి అన్ని రంగాల్లో ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం పేరుతో గిరిజన కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని ఈ విధానానికి రాష్ట్ర ప్రభుత్వం స్వస్తి పలకాలని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు తక్షణమే ఉపాధి కల్పించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల అధ్యక్షులు భూక్యా రమేష్ నాయక్, మంగి లాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బావ్ సింగ్,ఎల్హెచ్ పి ఎస్ డివిజన్ మండల నాయకులు బాధావత్ శ్రీను నాయక్, లాకావత్ రామదాసు నాయక్,హట్కర్ రాంబాబు, భూక్యా రమేష్, లాకావత్ కిషన్, టి బాలాజీ ,ఏ రాము, రవిచంద్ర చౌహన్,బాదావత్అనిత,శివలాల్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లకు ఘనంగా సన్మానం

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

డాక్టర్ డే సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో 21 మంది వివిధ విభాగాలలో పనిచేస్తున్నా డాక్టర్స్ను రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఘనంగా సన్మానించడం జరిగింది సభాధ్యక్షులు పలుగుల ఆగేశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు డిప్యూటీ సూపర్డెంట్ పాండు నాయక్ డాక్టర్స్ డే ప్రాముఖ్యతను తెలియజేశారు
అధ్యక్షులుమాట్లాడుతు డాక్టర్స్ కు కృతజ్ఞతలు తెలపడం, ప్రజా ఆరోగ్యాం కాపాడుటలో వారి ప్రాముఖ్యతను తెలియజేయడం, ప్రజల ఆరోగ్యాన్నికి అందిస్తున్న సహకారన్నిగుర్తించడం,డాక్టర్వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర రాయ్ సంఘ సేవకుడు మరియు రాజకీయ నాయకుడు అతని జయంతి సందర్భంగా డాక్టర్స్ డే నిర్వహిస్తారని అన్నారు
ఈ సందర్భంగా రోటరీ నాయకులు మాట్లాడుతూ



ప్రభుత్వ ఆసుపత్రులు బలోపేతం చేయాలి అని అన్నారు కార్యక్రమం ప్రధాన కార్యదర్శి తవిటి నారాయణ దేవేంద్ర చారి శెట్టి బాలయ్య యాదవ్ మాజీ అధ్యక్షులు వందర్ శ్రీనివాసరావు కారి పె నర్సింగ్ రావు నరసింహ యాదవ్ లింగారెడ్డి నిమ్మయ్య జ్ఞాన ప్రకాష్ రెడ్డి బుచ్చిరెడ్డి నెమూరి అశోక్ కుమార్ సత్యనారాయణ రెడ్డి రోటరీ సభ్యులు డాక్టర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లు ఘనంగా సన్మానించిన కుమ్మరి సంఘం నాయకులు.



**యాదాద్రి భువనగిరి**
**జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:**

భువనగిరి పట్టణం లోని మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా కేకే నర్సింగ్ హెూమ్ డాక్టర్లను యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం తరపున ఘనంగా సన్మానించారు.
ముందుగా డాక్టర్ తాడూరి కృష్ణ చైతన్య గారిని తదనంతరం డాక్టర్ శ్రీ కిరణ్మయి గార్లను యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మర సంఘం కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్, తాడూరి ఆంజనేయులు కుమ్మర సంఘం ఉపాధ్యక్షుడు తాడూరు గణేష్, తాడూరి రాజ్ కుమార్ సెక్రెటరీ, మరియు చినగారి కృష్ణ, చిన్నగారి బలరాం పాల్గొన్నారు.

# డాక్టర్ పురస్కరించుకొని ప్రముఖడాక్టర్స్ డాక్టర్ భారత రాణి డాక్టర్ త్రివేణి రెడ్డి

**కోరుట్ల నియోజకవర్గం,**
**(జూలై.0.2)(జనసముద్రం న్యూస్ ):**

మెట్పల్లి పట్టణంలోని డాక్టర్ పురస్కరించుకొని పట్టణ ప్రముఖడాక్టర్స్ డాక్టర్ భారత రాణి డాక్టర్ త్రివేణి రెడ్డి బొమ్మలభారతి పలువురు మహిళలు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో సంగీత అర్చన రావు లతా లావణ్య జలజరాని తదితరులు పాల్గొన్నారు



# ఉట్నూర్ ఏజెన్సీలో బిసి ఎస్సి మేనేజ్మెంట్ హాస్టల్ మంజూరు చేయాలి



**ఖానాపూర్ నియోజకవర్గం ,జనసముద్రం న్యూస్ జూలై 02**

ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతంలో బీసీ ఎస్సీ మేనేజ్మెంట్ హాస్టల్ మంజూరు చేయాలని బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉట్నూర్ పరిసర ప్రాంతాలలోని గ్రామాలలో ఉండే పెద మరియు మధ్యతరగతి విధ్యార్థులు ఇంటర్,డిగ్రీ మరియు ఇతర చదువుల కొరకు ఉట్నూర్ పట్టణానికి రావడం జరుగుతుంది, ప్రతి రోజు విద్యార్థులు ఇంటి నుండి బయలుదేరి రావడం పోవడం చాలా ఇబ్బందిగా మారింది కాబట్టి బీసీ విద్యార్థుల కు ఎస్సీ విద్యార్థులకు చదువుకోవడానికి ఉట్నూర్ కళాశాలలో అడ్మిషన్స్ కూడా చాలా మంది తీసుకున్నారు. ఉట్నూరు పట్టణంలో బీసీలకు సంబంధించి మరియు ఎస్సిలకు సంబంధించి ఎలాంటి వసతిగృహం లేకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఉట్నూరు పట్టణం నందు విద్యార్థుల కొరకు ఒక ఎస్సీ మరియు ఒక బీసీ మేనేజ్మెంట్ హాస్టల్ మంజూరు చేయగలరని అన్నారు. వారి వెంట బి ఆర్ ఎస్ వి జిల్లా కో ఆర్డినేటర్ బుట్టి శివ కుమార్ లు ఉన్నారు.

# పులాజిబాబాను దర్శించి మొక్కులు చెల్లించుకున్న ఎస్ కె గ్రూప్ చైర్మన్ జై కృష్ణ

**ఖానాపూర్ నియోజకవర్గం, జనసముద్రం న్యూస్ జూలై 02**

నర్నూర్ మండలంలోని పట్నాపూర్ గ్రామంలో మంగళవారం పులాజి బాబా ఆలయంని డిజిటల్ మైక్రో ఫైనాన్స్ వ్యవస్థాపకులు ఎస్ కె గ్రూప్ చైర్మన్ జై కృష్ణ సందర్శించరు. పులాజి బాబా భక్తులు ఆయనను మర్యాదపూర్వకంగా స్వాగతించారు.
డిజిటల్ మైక్రో ఫైనాన్స్వ్యవస్థాపకులుజెకృష్ణ పులాజి బాబాకు భక్తిశ్రద్ధలతో పూజలునిర్వహించి ముక్కులు చెల్లించుకున్నారు .
అనంతరం పులాజి బాబా భక్తులు ఆయనకు శాలువాతో సన్మానించి పులాజి బాబా ఫోటోలు అందజేశారు.
వారి వెంట. డిజిటల్ మైక్రో ఫైనాన్స్ సిబ్బంది ఆత్రం




నారాయణ జాదవ్ రమేష్ . శత్రుఘన్. ఆంద్ సమాజ్ జిల్లా అధ్యక్షులు విష్ణు మోకాడే పులాజీ బాబా భక్తులు జాదవ్ తుకారం తదితరులు పాల్గొన్నారు.



# దెందుకూరులో ఘనంగా డాక్టర్స్ డే

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 02**

మధిర మండలం దెందుకూరు పీహెచ్ సీ నందు డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం పీహెచ్ సీ పరధిలో పని చేసే సిబ్బంది పీహెచ్ సీ హెడ్ క్వార్టర్ సిబ్బంది కలిసి వైద్య అధికారి డాక్టర్ బొడ సాయి పృథ్విరాజ్ నాయక్ ను, రెండవ డాక్టర్ చెరుకూరి దివ్యశృతి కీ ఘనంగా పూల బొకేలు, దుశ్శాలువాలతో సన్మానం చేసి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపినారు.
ఈ సందర్భంగా పీహెచ్ సీ సిహెచ్ఒ వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భగవంతుడు మనిషి (అనారోగ్యంతో ఉన్నప్పుడు) రూపంలో వైద్యుడను పెషెంట్ వద్దకు దూతల ద్వారా పంపిస్తాడు. కనుక ప్రాణాలు కాపాడే వైద్యుడు దైవంతో సమానం అని ఆయన అన్నారు. అనంతరం ప్రతి నెల మొదటి మంగళవారం నిర్వహించే ఆశ డే కార్యక్రమం నిర్వహించి సంపూర్ణముగా వర్క్ రివ్యూ చేసినారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ సీ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సురభి రవీందర్రావు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 2**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలో సురభి రవీందర్ రావు(బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు) మంగళవారం నాడు పుట్టినరోజు సందర్భంగా ఆల్విన్ కాలనీ ఎస్.ఎస్.డి గ్రామర్ హై స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని,రవీందర్ రావును శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా రామచందర్ రావు ఏకగ్రీవం.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి)

అధ్యక్షుున్ని ఘనంగా సన్మానించిన భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి.
బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా రామచందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
ఎన్నిక నియామకపత్రాన్ని రామచందర్ రావుకు అందజేశారు. శోభాకరంద్లాజె, కిషన్ రెడ్డి నుంచి రామచందర్ రావు బాధ్యతలను తీసుకున్నారు.
కొత్తగా ఎన్నికైన రామచందర్ రావ్ కు పార్టీ సీనియర్నాయకులుసన్మానకార్యక్రమంనిర్వహించారు. సందర్భంగా కిషన్ రెడ్డి, బండి సంజయ్, డీకే అరుణ, లక్ష్మణ్, షాద్ నగర్ పట్టణానికి చెందిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి తో పాటు పలువురు సీనియర్ బీజేపీ నాయకులు రామచందర్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. సందర్భంగా మాట్లాడిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి.క్యాడర్ బేస్ పార్టీ బీజేపీ అని.పార్టీ కార్యకర్తలే నాయకులని అన్నారు. తెలంగాణలో బీజేపీకి 34 లక్షల సభ్యత్వం ఉందని చెప్పారు. సందర్భంగా నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నూతన అధ్యక్షునికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ
నూతన అధ్యక్షుని సారథ్యంలో తెలంగాణలో బిజెపి పార్టీ మరింత పటిష్టంగా తయారవ్వాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక సీట్లు సాధించే విధంగా కార్యకర్తలు అందరూ కృషి చేయాలని నూతన అధ్యక్షున్ని ఘనంగా సన్మానించారు.



# ముఖ్యమంత్రిని ఆత్మీయ స్వాగతం పలికిన ఎమ్మెల్యే.



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 2 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.

కొవ్వూరు నియోజకవర్గం పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మర్యాదపూర్వకంగా కలిశారు గోపాలపురం నియోజకవర్గంలో పలు కీలక సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లారు నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్న ఎమ్మెల్యేను సీఎం అభినందించారు

# పదవి విరమణమహెూత్సవములో పాల్గొన్న టిపిసిసి సభ్యుడు &పి ఎ సి ఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి

జనసముద్రం న్యూస్ నల్గొండ జిల్లా
ఎండి తన్వీర్. దేవరకొండ జూలై.2

గత 33 సంవత్సరాలుగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరాపతి సంఘం సెక్రటరీగా పీఏ పల్లి శాఖలో వివిధ హెూదాలలో పనిచేసి పదవి విరమణ పొందిన సామ వెంకటేశ్వర రెడ్డి పూలదండ శాల్వాతో సన్మానించిన టిపిసిసి సభ్యుడు & పి ఏ సి ఎస్ చైర్మెన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి వారితో పీఏ పల్లి పిఎసిఎస్ చైర్మన్ మణిపాల్ రెడ్డి మాజీ పి ఏ సి ఎస్ చైర్మెన్ సత్యనారాయణ రెడ్డి కొండమల్లేపల్లి కో-ఆపరేట్ యు బ్యాంక్మేనేజర్రజిత మేడం అదేవిధంగ కొండమల్లేపల్లి చింతపల్లి పిఎ సిఎస్ సి ఈ ఓ తిరుపతి రెడ్డి రాజశేఖర్ రెడ్డి పిఏ పల్లి స్థానిక నాయకులు మరియు పిఎసిఎస్ డైరెక్టర్లు పాల్గొనడం జరిగింది. పిఏసి ఎస్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# కోర్టును ఆశ్రయించిన లబ్ధిదారులు కూడా టిడిఆర్ స్వీకరించి రైల్వే వంతెన నిర్మాణానికి కృషి చేయాలి -మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

మేడ్చల్మల్కాజ్ గిరి జిల్లా (జూలై.02) జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ ఎమ్మార్వో కార్యాలయంలో ఆర్డీవో ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఘట్కేసర్ మునిసిపల్ మాజీ చైర్పర్సన్ముల్లి పావని జంగయ్య యాదవ్,ఎమ్మార్వో రజిని,కమిషనర్ పి.రాజేష్,టిపిఓ రాజీవ్,మాజీ సర్పంచ్అబ్బసాని యాదగిరి యాదవ్.
ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఆర్డీవో ఉపేందర్ రెడ్డి,ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో రైల్వే వంతెన నిర్మాణంలో కోర్టుకు ఆశ్రయించిన 11 మందిని



పిలిచి ఇప్పుడు ఉన్న ప్రభుత్వ యాక్ట్ ప్రకారం ట్రాన్స్ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్ టిడిఆర్ ఇవ్వాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ కి,మరియు టిపిఓ కి ఆదేశాలుఇస్తూ కోర్టును ఆశ్రయించిన లబ్ధిదారులను కూడా టిడిఆర్ స్వీకరించి రైల్వే వంతెన నిర్మాణానికి కృషి చేయాలనీ కోరగా,లబ్ధిదారులు సానుకూలంగా స్పందిస్తూమాకుకొద్దిరోజులుఆలోచనచేసుకోవడానికి సమయం కావాలని కోరారు.
ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు,లబ్ధిదారులు లగ్గొని దాసు,కొమ్మిడి కృష్ణ రెడ్డి,సంజీవ్రెడ్డి,అరుణ,జైనులబుద్దీన్,సత్యనారాయణ,వెంకటేష్,శివ,ప్రదీప్ రెడ్డి,రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చినం నిలబెట్టుకున్నాం ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల చంటి



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూలై 02

బోథ్ సామాజిక ఆసుపత్రిలో నెలకొన్న సంక్షోభాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, వారి ప్రతినిధిబృందం జిల్లా కలెక్టర్, జిల్లా ఇన్చార్జి మంత్రులతో మాట్లాడి పరిష్కరించారు.
ఈ సందర్భంగా సామాజిక ఆసుపత్రికి ముగ్గురు పీజీ పూర్తి చేసిన వైద్యులు, ఐదుగురు ఎంబిబిఎస్ వైద్యులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి మాట్లాడుతూ వెనుకబడిన బోథ్ ప్రాంతంలో ఎనిమిది మంది వైద్యులను అత్యవసర పరిస్థితుల్లో కేటాయించిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ అదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్ డి సి హెచ్ ఓ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
అత్యవసర పరిస్థితులలో బోథ్ ప్రాంత పేద బడుగు బలహీనవర్గాల, గిరిజన ఆదివాసి ప్రజలకు అత్యాధునిక వైద్య సదుపాయాలు అందించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# చిన్నారులచే నిర్వహించిన రక్తదానం ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 2

కూకట్పల్లిలో గీతాంజలి స్కూల్ వారి ఆధ్వర్యంలో మంగళవారం నాడు చిన్నారులచే నిర్వహించిన రక్తదాన అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు..
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
రక్తదానం చేయడం వల్ల నిండు ప్రాణాలును కాపాడటమే కాకుండా ఆరోగ్యానికి కూడా మంచిది అని... ప్రతి ఒక్కరు కూడా రక్తదానంపై అవగాహన పెంచుకోవాలని అలాగే చిన్ననాటి నుంచి విద్యార్థులకు రక్తదానంపై అవగాహన పెంచుతున్న గీతాంజలి స్కూల్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభినందించారు.






# జూనియర్ కళాశాల నిర్మాణం పరిశీలించారు మంత్రి జూపల్లి కృష్ణారావు.

జనసముద్రం న్యూస్ జూలై 02

మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశంసలు సల్యూట్ టు వీర్లపల్లి శంకర్ దాతల సహకారంతో నిర్మాణం చేపట్టిన జూనియర్ కళాశాలను మంత్రి సందర్శన షాద్ నగర్ అభివృద్ధిలో మరో కీలక అడుగు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గొప్ప దృక్పథానికి మంత్రి కితాబు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు నేడు షాద్ నగర్ పట్టణ కేంద్రంలో దాతల సహకారంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు.
సందర్భంగా మాట్లాడుతూ
ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని తలపెట్టిన షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ సెల్యూట్ ప్రజల కోసం అంకిత భావంతో పనిచేస్తున్న శాసనసభ్యులు నేడూ మనకు అవసరం. అని పేర్కొన్నారు.
కళాశాల నిర్మాణం ద్వారా విద్యార్థులకు ఉత్తమ విద్యా సదుపాయాలు కల్పించనున్నట్టు భావిస్తున్నారు.



# డాక్టర్స్ డే సందర్భంగా ఘనంగా డాక్టర్లను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా

అంతర్జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని జయలక్ష్మి ప్రవేటు హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న వైద్యులకు శాలువాతో సత్కరించి పూల మాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ ఆవేజ్ చిస్తి మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లగురువుల రఘుబాబు మాట్లాడుతూ అంతర్జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తూ,వైద్య రంగంలో ఉన్నటువంటి వైద్యులు నిత్యం వందలాది పేద రోగులకు వైద్యం అందిస్తున్ననీ,వైద్యులు దేవునితో సమానమని అన్నారు.
తదుపరి భువనగిరి పట్టణ ప్రముఖ వైద్యులైన డా: మధు, డా : సైదులు రెడ్డి, డా: ప్రవీణ్ రెడ్డి మరియు, హాస్పిటల్ లో సత్కరించటం జరిగింది.
ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ షిగ నరేష్ గౌడ్, శ్రీధర్, గౌడ్ ఉట్కూరిరిషిగౌడ్,రంగాశ్యామ్ గౌడ్ , భాను గౌడ్త దితరులు పాల్గొన్నారు.

# నత్త నడకన కొనసాగుతున్న సుందరికరణ డ్రైన్ నిర్మాణ పనులు



జనసముద్రం న్యూస్ జులై 2,ఎల్కతుర్తి మండలం

ఎల్కతుర్తి మండల కేంద్రంలో కూడా ఆధ్వర్యంలో సుందరికరణ పనులు బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ కూడలిలో రోడ్లు పనులు పూర్తి కావచ్చాయి. డ్రైన్ నిర్మాణపనులుమాత్రం నత్త నడకనకొన సాగుతున్నాయి.డ్రైన్ నిర్మాణంలో ఇష్టం వచ్చినట్టు వంకలు వంకలుగా డ్రైన్ నిర్మాణము చేస్తున్నారు.
అధికారుల పరివేక్షణ కరువైంది, డ్రైన్ నిర్మాణం కొరకు మట్టి తీయడం తొ షాపులకు సమానుకోసం వచ్చే ప్రజలకు ఇంటి,షాపుల యజమానులు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు తెలుపుతూ తొందరగా డ్రైన్ నిర్మాణాలను పూర్తి చేయాలని కోరుకుంటున్నారు.

# ఈనెల 4న కాంగ్రెస్ రాష్ట్ర సభకు పార్టీ శ్రేణులు బారి గా తరలిరావాలి:ఆత్రం సుగుణక్క



ఖానాపూర్ నియోజకవర్గం ,జనసముద్రం న్యూస్ ,జూలై 02

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఈనెల 4న జరిగే రాష్ట్ర కాంగ్రెస్ సభకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి పార్టీ శ్రేణులు అధికంగా తరలి రావాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క తెలిపారు. .ఈమేరకు మంగళవారం ఉట్నూర్ క్యాంపు కార్యాలయం నుంచి పత్రికా ప్రకటనలో తెలిపారు. గ్రామ స్థాయి పార్టీ శ్రేణులతో మమేకం కావాలనే ఉద్దేశంతో పార్టీ సభను నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, తెలం గాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తదితర అధినేతలు హాజరు కానున్నట్లు తెలిపారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ పటిష్టత, నాయకత్వ బాధ్యతల నిర్వహణ తదితర అంశాలపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేస్తారని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టించి పనిచేసే వారికి భరోసా కల్పిస్తారని తెలిపారు.

# చింతలపూడి నియోజకవర్గం కోర్డినేటర్ గా వ్యవహరిస్తున్న నారపాం మోషే నూజివీడు నియోజకవర్గానికి డోర్ టూ డోర్ క్యాంపుగిన్ సంబందించిన శిక్షణ తరగతులు కొరకు ఇంచార్జి గా నియమించటం జరిగింది.

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జులై 2

నూజివీడు నియోజకవర్గం మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో నూజివీడులోని రోటరీ ఆడిటోరియం నందు నియోజకవర్గంలోని బూత్ ఇన్చార్జ్ లు,కో ఇన్చార్జ్ లు,యూనిట్ ఇన్చార్జ్ లు,కో ఇన్చార్జ్ లు,క్లస్టర్ ఇన్చార్జ్ లు,కో ఇన్చార్జ్ లకు మరియు నూజివీడు నియోజకవర్గ మండలాల అధ్యక్షులకు,నాయకులకు డోర్ టు డోర్ ప్రచారంనకు సంబంధించిన శిక్షణ తరగతులు చింతలపూడి నియోజకవర్గం కోర్డినేటర్ వారిచే నిర్వహించడం జరిగింది...



# దొరసానిపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికైన మద్దిపాటి రత్నాజీ.



జనసముద్రం న్యూస్,జూలై 2
ఏలూరు జిల్లా,,ద్వారకాతిరుమల మండలం

తెలుగుదేశం పార్టీ సంస్థగత ఎన్నికల లో భాగంగా ద్వారకాతిరుమల మండలం దొరసానిపాడు గ్రామానికి చెందిన మద్దిపాటి రత్నాజీ ఎన్నికైనట్లు గోపాలపురం ఎమ్మెల్యే కార్యాలయం లో తెలిపారు నాపై ఎంతో నమ్మకంతో రెండోసారి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా నియమించిన
గోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు, మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్తిపండు ,సమన్వయ కమిటీ నాయకులకు, గ్రామ నాయకులకు పెద్దలకు ,కార్యకర్తలకు ,తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

# వికసిత్ భారత్ - యువ కనెక్ట్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.



రాయచోటి, జనసముద్రం న్యూస్ జూలై 2:

రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కేంద్ర యువ వ్యవహారాలు, క్రీడాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "వికసిత్ భారత్ అంబాసడర్స్ - యువా కనెక్ట్" వీడియో కాన్ఫరెన్స్లో రాయచోటి నుండి పాల్గొన్నారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్లో కేంద్ర యువ వ్యవహారాలు, క్రీడాశాఖ మంత్రి అధ్యక్షత వహించగా, దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్రాల క్రీడా శాఖల మంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైద్యుల దినోత్సవం సందర్భంగా క్యాంప్ ఆఫీసులో డాక్టర్లను సన్మానించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూలై 2

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలో మంగళవారం నాడు వైద్యుల దినోత్సవం సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన వైద్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు దైవంతో సమానమని సమాజంలో వైద్యులకు ఉండే గౌరవం ఈ పుడమి ఉన్నంతవరకు మొదటి స్థానంలోనే ఉంటుందని... ఈ సందర్భంగా తెలిపారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా.శోభ రాజ్..డా.మౌనిక, డా.వెంకట్రావు తదితర వైద్యులు పాల్గొన్నారు..

# యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు నోట్ బుక్స్ పంపిణీ

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.02)జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ మున్సిపాలిటీ లోని బాలుర ఉన్నత పాఠశాలలో యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగ్ లు మరియు నోట్ బుక్స్ పంపిణి చేయడం జరిగింది.విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తిని పెంచి వారిని ప్రోత్సహించటకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని హైదరాబాద్ చాప్టర్ మేనేజర్ మెంగ అర్వింద్ తెలిపారు.
ఈకార్యక్రమంలో స్థానిక మున్సిపల్ నాయకులు వి.హనుమాన్,శ్రీశైలం,జనార్ధన్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .

### ప్రజలు ఇచ్చిన అర్జీలకు తక్షణం పరిష్కారం చేయాలని అధికారులకు ఆదేశాలు

**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూలై,02:-**

రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల ఇచ్చిన అర్జీలు స్వీకరించి, వారి సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గాలను సూచించారు..






## వైభవంగా హనుమాన్ రథోత్సవం

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 2**
**ద్వారకాతిరుమల మండల ప్రతినిది**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల గ్రామంలో తూర్పు వీధిలో వెలిసియు ఉన్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయం లొ ప్రతి సంవత్సరం శ్రీ ఆంజనేయస్వామి జయంతి నిర్వహిస్తారు స్వామివారికి రథోత్సవం మంగళవారం నాడు హనుమంతునికి ఎంతో ప్రీతికరమైన రోజుగా హనుమంతుని రథోత్సవాన్ని నిర్వహించారు స్వామి రథోత్సవం ఆలయం నుండి ప్రారంభమై ద్వారకాతిరుమల పురవీధుల్లో సాగింది ముందుగా రథాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు సన్నాయి మేళాలతో అంగరంగ వైభవంగా భక్తుల కోలాహరం నడుమ రథోత్సవం జరిగింది

## ఆర్కె సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేషనల్ డాక్టర్స్ దినోత్సవం

**జనసముద్రం న్యూస్ నల్గొండ జిల్లా ఇన్చార్జ్.**
**ఎండి.తన్వీర్. దేవరకొండ జూలై 2**

దేవరకొండలో ఈ రోజు నేషనల్ డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా ఆర్కె సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేషనల్ డాక్టర్స్ దినోత్సవం డాక్టర్ కృష్ణ, డాక్టర్ మోతిలాల్ జూనియర్ డాక్టర్ ఎండీ సాబీనా, జూనియర్ డాక్టర్ పున్న మల్లిక వారి సమక్షంలో జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్కే సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ మాట్లాడుతూ అమ్మ మనకు జన్మ ఇస్తే డాక్టర్స్ మనకు పునర్జన్మ ఇస్తారని, ఇటీవల వచ్చిన కరోనా వ్యాధి కీ వారి ప్రాణాలు అడ్డుపెట్టి మనలను కాపాడరని కొనియాడి వారికీ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు కరాటే మాస్టర్ చిత్తనూరు శ్రీను, ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమేర్, ఎండీ మాకబుల్,జానకి రామ్, గుండాల వెంకట్ యాదవ్, మాస్టర్ జగన్, టోంగర్ ప్రతాప్, సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు



## ఒకటవ తేదీనే ఇంటి వద్దకే పెన్షన్ అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం..

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజులు ఖాదర భాష



**రాయచోటి జనసముద్రం న్యూస్ జూలై 2**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు గౌరవ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచన మేరకు 29. 30వ వార్డుల నందు పెన్షన్ పంపిణీ కార్యక్రమం సచివాలయ సిబ్బందితో కలిసి గాజుల ఖాదర్ బాషా పంపిణీ చేయడం జరిగింది..

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..**

వృద్ధులు వితంతువులు. వికలాంగులు సంతోషంగా ఉన్నారంటే ఆ గొప్పతనం ఆ గొప్ప మనసు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కరికే దక్కుతుందని చెప్పారు లబ్ధిదారుల నోటి నుండి వినిపిస్తున్న మాటలు. వృద్ధుల నుండి మాకు 4000 రూపాయలు ఇచ్చి మా ఆరోగ్యాన్ని కాపాడుతున్న

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని చెప్పారు వికలాంగులు కూడా 6000 రూపాయలు పెన్షన్ తీసుకుని ఇప్పుడు ఎంతో సంతోషంగా ఉన్నామని వారు కూడా చంద్రబాబు నాయుడు కి దీవెనలు అందిస్తున్నారు

ఈ విధంగా 18 రకాల పెన్షన్లను ఆంధ్ర రాష్ట్రంలో అందిస్తున్న దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని చెప్పారు వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు డప్పు కార్మికులకు చెప్పులు కుట్టే వారికి కళాకారులకు హిజ్రాలకు చేనేత కార్మికులకు ఒంటరి మహిళలు ఇన్ని రకాలుగా పేద ప్రజలు సంతోషంగా ఉండాలని వారికి ఎన్టీఆర్ భరోసా కింద పెన్షన్ ఇచ్చి వారిని ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని తెలిపారు




## పనికి ఆహార పధకం డబ్బులు ఇంకా అందలేదని వాపోతున్న రావులాపురం గ్రామస్తులు : పులిమల రూబేను

**జనసముద్రంన్యూస్, జూలై 2 :**

నెలరోజులు గడిచినా పనికి ఆహార పథకం డబ్బులు అందలేదని పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం రావులాపురం గ్రామస్తులు వాపోతున్నారు.

నెలక్రితమే అందవలసిన పనికి ఆహారం పథకం కి సంభందించినకూలిడబ్బులునెలగడిచిపోయినప్పటికీ ఇంకా ఇవ్వలేదని, వర్షాలు పడక పొలాల్లో పనులు లేకరోజులుగడవక చాలా ఇబ్బంది పడుతున్నామని, 2 వారాల డబ్బులు మమాత్రమే చెల్లించారని మిగిలిన వారాలకు రావాల్సిన డబ్బులు ఇవ్వకుండా రోజులు గడుపుతున్నారని బొల్లాపల్లి మండలం, రావులాపురం గ్రామస్తులు తెలిపారు. ఇటువంటి ఇబ్బందికర పరిస్థితులు ప్రజలకు రాకుండా



చూడాలని, వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి వినుకొండ నియోజక వర్గంలోని అన్ని మండలాల గ్రామాల ప్రజలకు వారి కూలి డబ్బులు అందేలా తగు చర్యలు తీసుకొని న్యాయం




చేయవలసిందిగా గౌరవ శాసన సభ్యులు, చీఫ్ విప్ జీ వి ఆంజనేయులు ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆమ్ ఆద్మీపార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమల రూబెను కోరుతున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం



**రాయచోటి జనసముద్రం న్యూస్ జూలై 2**

లయన్స్ క్లబ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో సాయి ఇంజనీరింగ్ కళాశాల నందు వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులకు ఘనంగా సన్మానించడం జరిగిందని అధ్యక్షులు లయన్ పి.శ్యామ్ తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు కాపాడుతూ నిరంతరం విశేష సేవలు అందిస్తున్న వైద్యులను సన్మానించుకోవడం గర్వకారణమని తెలిపారు.

అనంతరం ప్రముఖ వైద్యులు డా.బయారెడ్డి మాట్లాడుతూ డా.బీసీ రాయి జన్మదినం మరియు వర్ధంతి సందర్భంగా వారు రాజకీయంగా మరియు వైద్య పరంగా ప్రజలకు ఎంతో సేవ చేశారని వారి సేవల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం జులై 1 వ తేదీన వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఇలాంటి మహనీయులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అలాగే విద్యార్థిని విద్యార్థులు యోగ మరియు ధ్యానం చేసి ఆరోగ్యంగా ఉండాలని విద్యార్థినీ విద్యార్థులు మీ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు విని గొప్ప స్థాయిలో ఉండి మీ తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని తెలిపారు.

అనంతరం వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ పి.యస్.హరినాథ్ రెడ్డి,రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్,సీనియర్ లయన్ సభ్యులు లయన్ నారాయణ రెడ్డి గార్లు మాట్లాడుతూ వైద్యులు మనకు కనిపించే ప్రత్యక్ష దేవుళ్ళని వారిని మనం గౌరవించాలని అలాగే విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలని తమకు తోచినంత ప్రజలకు సేవ చేయాలని తెలిపారు వైద్యులు రమాదేవి,బయారెడ్డి,లయన్ నారాయణ రెడ్డి,లయన్ అరుణ్ కుమార్ ,లయన్ భరత్ కుమార్,మాధవిలత,ఉషారాణి లను సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి,కార్యదర్శి లయన్ షేక్.ఇందాద్ అహ్మద్,లయన్ అంజి రెడ్డి సాయి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ సుధాకర్ రెడ్డి మరియు కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మామిడి రైతులకు న్యాయం చేసి ఆదుకోండి..

**- కళ్ళ ముందే కాయలు రాలుతున్నాయి.. రైతుల కళ్ళలో కన్నీరు కారుతున్నాయి..**
**- మామిడికికనీసమద్దతు ధర ప్రకటించి అందరి రైతుల కొనుగోళ్లు చేయాలి...**
**- రైతుల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా తోడుగా..అండగా నిలుస్తుంది...**



**సంబేపల్లి జనసముద్రం జూలై 2**

సంబేపల్లె మండలం గుణ్ణికుంట్లగ్రామంలో ధరలు లేక కాయలు కోయకుండా వదిలేసిన మామిడి తోటలను పరిశీలించి, రైతుల బాధలు తెలుసుకుని , ధైర్యంచెప్పిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి.

మామిడి రైతులకు న్యాయం చేసి ఆదుకోవాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సంబేపల్లె మండలం గుణ్ణికుంట్ల గ్రామ పరిధిలో సర్పంచ్ దండు నాగభూషన్ రెడ్డి,రైతు క్రిష్ణారెడ్డి లకు చెందిన మామిడి తోటలను శ్రీకాంత్ రెడ్డి సందర్శించారు. ధరలు లేక చెట్లలోనే తోతాపురి, నీలం తదితర కాయలు అలాగే వదిలేయడంతో కాయలు మాగి నేలరాలాయి..కొన్ని చెట్లలోనే ఉండి రాలేందుకు సిద్ధంగాఉన్నపరిస్థితులనుచూసి ఆయన చలించారు. ధరలు లేక పడుతున్న కష్టాలను ఆయన రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పండించిన పంటకుగిట్టుబాటు ధరలు లేక రైతులు విలవిల లాడుచున్నారన్నారు.గతంలో ఎన్నడూ చూడని విధంగా మామిడిని తోటల్లోనే వదిలేయడం, పీకిన కాయలు అమ్ముడుపోక రోడ్లపైనే పారేయడం వంటి గడ్డు పరిస్థితులను ఎన్నడూ చూడలేదన్నారు.

తోతాపురి మామిడి కాయ ధరలు కిలోకు రూ 4 ఇవ్వకతోటల్లోనేరైతులువదిలేస్తుండడంబాధాకరమన్నారు.

కాయలను పీకి మార్కెట్ లకు తరలించినా కోతల కూలీలు, రవాణా ఖర్చులకు కూడా మిగలడం లేదన్నారు. ప్రభుత్వం రైతులకు ఎటువంటి భరోసా ఇవ్వడం లేదన్నారు. ఈ ప్రభుత్వంలో ఎకరా మామిడి చెట్లకు రూ 2500/- చొప్పున ఇన్స్యూరెన్స్ కట్టించుకున్నారని, కానీ రైతులకు ఎటువంటి పరిహారం ఇవ్వడం లేదన్నారు.

మామిడి రైతులకు ఎకరాకు రూ 20 వేలు పరిహారం తక్షణం చెల్లించి, శాశ్విత పరిష్కారం చూపాలన్నారు.వేరుశనగ,వరి,టమోటా,కర్బూజ, దోస తదితర పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు

ప్రతి మండల కేంద్రంలో మామిడి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

ప్రతి మండల కేంద్రంలో మామిడి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.దళారీవ్యవస్థనుపూర్తిగారూపుమాపాలన్నారు. గుజ్జు పరిశ్రమను నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

జూలై మొదటి వారం మొదలైందని, వర్షాలు కురవడంలేదని,వ్యవసాయపుబోర్లుఅడుగంటుతున్నాయని, ఇక మామిడి చెట్లకు ట్యాంకర్ల ద్వారా నీటిని రవాణాచేసుకునేపరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హయాంలలో మామిడి రైతులకు మేలు జరిగిందన్నారు.

వైఎస్ఆర్ హయాంలో ఉచితంగా మామిడి మొక్కలు అందించి, 90 శాతం డ్రిప్ ఇవ్వడంతో రాయచోటి నియోజక వర్గంలో 20 వేల ఎకరాల మామిడి తోటలును రైతులు వేసుకున్నారన్నారు.

ఈ ప్రభుత్వంలో పాలుకు కూడా గిట్టుబాటు ధర లేదన్నారు.గతకొంతకాలంగావరి,వేరుశనగ,టమోటా , ఖర్బూజ, దోస తదితర పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. సుమారు ఇరవై శాతం నుండి ముప్పై శాతం వరకు వ్యవసాయాన్ని రైతులు మానేసారన్నారు.

అటు మామిడి రైతులను ప్రభుత్వం పట్టించుకోక పోవడంతోనూ, ఇటు పెట్టిబడి చేతికి అందక రైతుల నష్టాలను మూటకట్టుకున్నారన్నారు.

మామిడి కాయలు లోడ్లతో ఫ్యాక్టరీల ముందర రోజుల తరబడిరైతులు తిండీ తిప్పలు లేక నిరీక్షిస్తున్నారు. రైతుల పక్షాన ఎల్లవేళలా తోడుగా ఉంటామన్నారు. రైతులకు ఒక యేడాది రైతు భరోసానిధులనుకూటమిప్రభుత్వంఅంధించలేదన్నారు. త్వరలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్తూరు జిల్లా బంగారుపాలెం వచ్చి మామిడి రైతుల కష్టాలను తెలుసుకోనున్నారన్నారు.

రాను రాబోయే రోజుల్లో జగన్ అధికారంలోకి వచ్చి, అప్పుడు కూడా మామిడికి ధరలు లేకున్నా ఉంటే కిలో మామిడిని రూ 10- రూ 15 మధ్యలో ప్రభుత్వమే కొనేలా చర్యలు తీసుకుంటామన్నారు.

మాజీ జెడ్ పి టి సి గొర్ల ఉపేంద్రా రెడ్డి, వైఎస్ఆర్ సిపి మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, మాజీ డిసిసిబి డైరెక్టర్ సేర్ వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపిపి పోలు సుబారెడ్డి,సర్పంచ్ దండు నాగభూషన్ రెడ్డి, ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి, జె సి ఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి, అన్నారెడ్డి, చిట్టి శివారెడ్డి,మాజీ సర్పంచ్ సిద్దారెడ్డి, అమర నాథ రెడ్డి, అనీల్ రెడ్డి, నియోజకవర్గ బిసి సెల్ కన్వీనర్ నాగరాజు యాదవ్,కొండారెడ్డి, భాస్కర్ రెడ్డి,యర్రపు రెడ్డి బ్రహ్మానంద రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి, శేఖర్, మోటకట్ల జె సీబీ ప్రతాప్ రెడ్డి, వినాయక చికెన్ సెంటర్ పవన్ కుమార్ రెడ్డి,మల్లికార్జున రెడ్డి,వాయల్పాటి ఆనంద కుమార్ రెడ్డి,భూషణ్, మాధవరం రమేష్ రెడ్డి,నాని బార్ సిద్దారెడ్డి, రమణా రెడ్డి, పర్వత, శ్రీనివాసులు రెడ్డి, నాగిరెడ్డి, బాషా తదితరులు పాల్గొన్నారు.

# జయంతి రాము భౌతిక కాయానికి నివాళులర్పించిన డా. మొండితోక జగన్మోహనరావు

**ఎన్టీఆర్ జిల్లా ,నందిగామ టౌన్, జన సముద్రం న్యూస్ జులై 2:**



నందిగామ పట్టణంలోని 4వ వార్డులో నివాసముంటున్న పట్టణ ప్రముఖుడు డాక్టర్ జయంతి కాకులయ్య గారి కుమారుడు జయంతి రాము గారి భౌతిక కాయానికి నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పూలమాల వేసి గౌరవ నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా వారు జయంతి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. దౌర్భాగ్యకరమైన ఈ సమయంలో కుటుంబానికి ఆధ్యాత్మిక బలమిచ్చేలా మనోధైర్యాన్ని కల్పించారు

# ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవానికి మేము సిద్ధం



**జన సముద్రం న్యూస్ జులై 2:**

మాతాంగి దావీదు మాదిగ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభ, మహా జననేత పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు నిన్న సాయంత్రం దేసుపాలెం గ్రామంలో MRPS మరియు అనుబంధ సంఘాల కమిటీల నిర్మాణాల కొరకు మరియు జులై 7న జరగబోవు ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి MRPS జెండా దిమ్మె నిర్మాణం కొరకు దేశ పాలెం గ్రామంలో పెద్దలు, యువకులు మరియు ఎమ్మార్పీఎస్ ముఖ్యులతో సమావేశం వేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాతాంగి దావీదు మాదిగ గారు, అన్నేపాక పవన్ కార్తీక మాది గారు, రమాకాంత్ మాదిగ, ఎం శంకర్ మాదిగ , ఎస్ కుటుంబరావు మాదిగ, కే ఏసురత్నం, ఏ రమేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# మా కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమము కొరకు పాటుపడే ప్రభుత్వం:- జూలకంటి బ్రహ్మానంద రెడ్డి.

## కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి వెన్నుముక, వారి సంక్షేమమే పార్టీకి ముఖ్యం





**జనసముద్రంన్యూస్, జూలై 2 :**

జులై ఒకటో తేదీ మంగళవారం మండల కేంద్రమైన కారంపూడి లో గల వినుకొండ రోడ్ లో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎన్టీఆర్ భరోసా సామాజిక సంక్షేమ పెన్షన్లను అవ్వ తాతలకు అందజేశారు.

ఈ సందర్భంగా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ

అవ్వ తాతలతో పాటు దివ్యాంగులకు సామాజిక పెన్షన్లు ఒకటవ తేదీన అందజేసి వారి ముఖాలలో సంతోషాన్ని చూడాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు కుప్పలు గా మార్చిందని, మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకపక్క అప్పులను చెల్లించుకుంటూ,మరో ప్రక్క ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంచటం, తల్లికి వందనం అనే కార్యక్రమంలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి 15000 రూపాయలు చొప్పున దాదాపుగా 10,500 కోట్లను కేటాయించి పంచటం జరిగిందని, ఇంకా కొంతమంది విద్యార్థులకు బ్యాంక్ అకౌంట్లు, ఆధార్ కార్డులు సరిగా లేనందున అవన్నీ సరి చేయించుకొనుటకు జులై ఏడో తారీఖు వరకు సమయం ఇచ్చారని తదుపరి వారి అకౌంట్లో కూడా డబ్బులు వేస్తామని చెప్పారు. త్వరలో మహిళలకు ప్రత్యేక ఉచిత బస్సుల సౌకర్యం కల్పించబోతున్నట్లు తెలియజేశారు. మేము ఎప్పటినుంచో చెపుతున్నట్లు తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు జీవిత బీమా చేయడంతో కార్యకర్త జీవితానికిపార్టీకూడా భరోసా కల్పిస్తుందని చెప్పారు. ఇదే కోవలో మొన్న కారంపూడి మండలంలోని ఒప్పిచర్ల గ్రామానికి చెందిన కోట కోటయ్య అనే వ్యక్తికి, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కారంపూడి మండలం నరమాలపాడు గ్రామానికి చెందిన మాదిరాజు రవి కుమార్ అనే కార్యకర్తకు భీమా డబ్బులు ఐదేళ్ల ఐదు లక్షల రూపాయల చెక్కును రవికుమార్ కుటుంబ సభ్యులకు శాసనసభ్యులు బ్రహ్మానంద రెడ్డి అందజేశారు. ఇలా తెలుగుదేశం పార్టీ ప్రజలకు, కార్యకర్తలకు భరోసా కల్పిస్తూ అభివృద్ధి పనులను కొనసాగిస్తూ ముందుకు సాగుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో పంగులూరి పుల్లయ్య, పంగులూరి అంజయ్య, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుగాడిపర్తి పూర్ణయ్య, బొమ్మిన శేషగిరిరావు, మాజీ పట్టణ టీడీపీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, గోళ్ళ సురేష్ యాదవ్, చప్పిడి రాము, మునుగోటి సత్యం, బూసా రామాంజనేయులు, పలిశెట్టి రాఘవ మరియు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నిర్వహించిన ప్రజాద్బార్ లో వచ్చిన భూ సమస్యల అర్జిలను సత్వరమే పరిష్కరించాలి..

## తహసిల్దార్ క్రాంతి కుమార్ ను కోరిన లక్కిరెడ్డి పల్లి మండల టిడిపి నాయకులు యనమల మదన్ మోహన్

**లక్కిరెడ్డిపల్లి. జనసముద్రం న్యూస్ జూలై 2**



రాష్ట్ర రవాణా ,యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇటీవలే నిర్వహించిన ప్రజాద్బార్ లో వచ్చిన భూ సమస్యల అర్జిలను సత్వరమే పరిష్కరించాలని లక్కిరెడ్డిపల్లి మండలం తహసిల్దార్క్రాంతి కుమార్ ను వారి కార్యాలయంలో కోరారు మండల టిడిపి ఇంచార్జ్ యనమల మదన్ మోహన్.అదే విదంగా మండలంలో అక్రమాలకు గురైన భూముల పై ద్రుష్టి పెట్టాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలకు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు.ఇది ప్రజల ప్రభుత్వం అని ప్రజల సమస్యలు పరిష్కారం చూపి ప్రజలల్లో నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రేషన్ బియ్యం 60 ఏళ్ల పైబడిన వృద్ధులకు ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకె సరఫరా చేయాలని రేషన్ డీలర్ లకు ఆదేశాలు జారీ చేయాలని తహసిల్దార్ కు సూచించారు.

ఈ కార్యక్రమంలో రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, బిజెపి మండల నాయకులు వెంకటరామరాజు, సయ్యద్ మసూద్,ముక్త రహమద్, కావలి ఆంజనేయులు, నాగాంజనేయులు రెడ్డి, బోనాల ధన,గన్మెన్ రాజు, రవిశంకర్రాయల్, బుడ్డ వెంకటరమణ, హేమంత్, శంకర్,వెంకటరమణ,టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram